పరిశుభ్రతకు ప్రాధాన్యత

- ప్రయాణికుల భద్రతే ధ్యేయం - ప్రజాశక్తితో జిల్లా ప్రజా రవాణా అధికారి

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్

ఆంధ్రప్రదేశ్ మొదటి రాజధాని కర్నూలు జిల్లా కేంద్రమైన ఎపిఎస్ఆర్టీసీ (ఎపిటిఒ) బస్టాండ్ ప్రాంగణం శుభ్రంగా ఉంచుతాం అని కర్నూలు జిల్లా ప్రజా రవాణా అధికారి టి శ్రీనివాసులు అన్నారు. కర్నూలు ఆర్టీసీ బస్టాండ్ కార్యాలయం, పరిసరాలు శుభ్రంగా ఉంచి అందంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని చెప్పారు. నెల రోజులలో అధికారులను, సిబ్బందిని, కార్మికులను ఎవరి పనులు వాళ్ళు చేసుకుంటూ ప్రయాణికులకు మంచి సౌకర్యాలను అందించి ప్రయాణికుల వంద నాలు పొందే విధంగా కృషి చేస్తానని చెప్పా రు. నూతన జిల్లా ప్రజా రవాణా అధికారిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆయన ప్రజాశక్తితో ముఖాముఖిగా మాట్లాడారు...

మీ ఉద్యోగ ప్రస్థానం ఏమిటి?

డిపిటిఓ : నేను ప్రథమంగా ఒంగోలు డిఎంగా ఉద్యోగంలో చేరాను. తదుపరి కర్నూలు టు డిపో మేనేజర్‌గా, కడప డిఎంగా, హైదరాబాదు డిఎం, ఏఎంఈగా, హిందూపూర్ డిప్యూటీ సీఎంఇగా, కర్నూలు సీఎండీగా, డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్‌గా, విజయవాడ ప్రధాన కార్యాలయం డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్‌గా ఉద్యోగాలు చేసి పదోన్నతిపై నంద్యాల డిపిటిఓగా పనిచేసి, కర్నూలు డిపిటిఓ టేకి.వెంకట్రామం పదవి విరమణ చేయడంతో కర్నూలు డిపిటిఓగా బదిలీపై వచ్చాను.

కర్నూలు జిల్లాలో ఎన్ని బస్సులు ఉన్నాయి?

డిపిటిఓ : కర్నూలు జిల్లాలో మొత్తం 370 బస్సులు ఉన్నాయి. అందు ఇంద్ర 10, నైట్ రైడర్ ఒకటి, సూపర్ లగ్జరీ 53, అల్ట్రా డీలక్స్ 27, ఎక్స్‌ప్రెస్ 93, పల్లె వెలుగు బస్సులు 176 ఉన్నాయి.

ప్రతిరోజు ఎంత మంది ప్రయాణికులను చేరవేస్తున్నారు?

డిపిటిఓ : కర్నూలు జిల్లా పరిధిలోని ఐదు డిపోలలో ఉన్న 370 బస్సుల ద్వారా 77,423 మందిని ప్రతిరోజు ప్రయాణికులను వారి గమ్య స్థానాలకు సురక్షితంగా చేరవేస్తున్నాం.

కర్నూలు జిల్లాలో ఎన్ని డిపోలు ఉన్నాయి? బస్టాండ్లలో ఎన్ని స్టాల్స్ ఉన్నాయి?

డిపిటిఓ : కర్నూలు జిల్లాలో ఐదు డిపోలు ఉన్నాయి. కర్నూలు వన్ అండ్ టూ, ఆదోని, ఎమ్మిగనూరు, పత్తికొండ, మొత్తం 473 స్టాల్స్ ఉన్నాయి.

కార్గో ద్వారా కర్నూలు జిల్లా కు ప్రతిరోజు ఎంత ఆదాయం వస్తుంది?

డిపిటిఓ : కార్గో ద్వారా ప్రతిరోజు 1.73 లక్షల రూపాయలు ఆదాయం వస్తుంది.

కర్నూలు జిల్లాలో ఎంతమంది డ్రైవర్లు, కండక్టర్లు ఉన్నారు?

డిపిటిఓ : కర్నూలు జిల్లాలో ఐదు డిపోలలో 811 మంది డ్రైవర్లు, 479 మంది కండక్టర్లు పనిచేస్తున్నారు.

ఆర్టీసీలో పని చేస్తూ మరణించిన వారి కుటుంబాలకు ఏ విధంగా ఆదుకుంటున్నారు?

డిపిటిఓ : కర్నూలు జిల్లాలో ఆర్టీసీలో పని చేస్తూ మరణించిన వారి కుటుంబాల్లో కారుణ్య నియామకాల ద్వారా వారి కుటుంబాలను ఆదుకునేందుకు వారి కుటుంబంలో ఒకరికి వారి అర్హతలను బట్టి ఉద్యోగాల్లో తీసుకుంటున్నాము.

ఏవైనా సమస్యలు తలెత్తితే ఎవరిని సంప్రదించాలి?

డిపిటిఓ : కర్నూలు జిల్లాలో ప్రయాణికులే దేవుళ్ళుగా భావించి వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేవిధంగా చర్యలు తీసుకొని ఆర్టీసీ అంటేనే సౌకర్యవంతమైన, సుఖవంతమైన ప్రయాణం చేసే విధంగా అన్ని చర్యలు తీసుకుంటా. ప్రయాణ సందర్భంగా ప్రయాణికులకు ఎలాంటి సమస్యలు తలెత్తిన వెంటనే సంబంధిత డిపో మేనేజర్లకు గానీ, 9959225787 సెల్ నెంబర్‌కు కానీ ఫోన్ చేసి తెలియజేసినట్లయితే వెంటనే సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటాం.

రెండు జిల్లాల్లో ..

పాణ్యం నియోజకవర్గం



- అధిక ఓటర్లున్నదీ అందులోనే

- ఇప్పటి వరకు కాటసాని వర్సెస్ గౌరు

-కాంగ్రెస్, బిజెపి , స్వతంత్రులు రంగంలోకి...!

ప్రజాశక్తి- కర్నూలు ప్రతినిధి

పాణ్యం నియోజకవర్గంలో కల్లూరు, ఓర్వకల్లు, గడివేముల, పాణ్యం మండలాలు ఉన్నాయి. నంది కొట్కూరు నియోజకవర్గంలో ఒక గ్రామం, ఆత్మకూరులో 13 గ్రామలు ఉన్న గడివేముల మండలం పునర్విభజనలో పాణ్యం నియోజకవర్గంలో చేరాయి. ఓర్వకల్లు మండలంలో 2 గ్రామాలు, కోడుమూరు నియోజకవర్గంలో, 18 గ్రామాలు నందికొట్కూరు నియోజకవర్గంలో ఉండేవి. పునర్విభజన తరువాత ఓర్వకల్లు మండలం మొత్తం పాణ్యం నియోజకవర్గంలో చేరింది. కర్నూలు మండలం నుంచి ఒక గ్రామం, కోడుమూరు నియోజకవర్గం నుంచి గ్రామాలు కలిసి కల్లూరు మండలంగా ఏర్పడ్డాయి. ఆ మండలం మొత్తం ఈ నియోజకవర్గంలో చేరింది. తాజాగా చేపట్టిన జిల్లాల పునర్విభజనలో భాగంగా కర్నూలు జిల్లాలోకి కల్లూరు, ఓర్వకల్లు మండలాలు, నంద్యాల జిల్లాలోకి పాణ్యం, గడివేముల మండలాలు చేరాయి. ఉమ్మడి కర్నూలు జిల్లాలో అత్యధికంగా పాణ్యం నియోజకవర్గంలోనే ఓటర్లు ఉన్నారు. నియోజకవర్గం మొత్తంగా 3,22,494 మంది ఓటర్లు ఉన్నారు.. వారిలో పురుషులు 1,57,113 మంది, మహిళా ఓటర్లు 1,65,306 మంది, థర్డ్ జెండర్ ఓటర్లు 75 మంది ఉన్నారు. మొత్తం 340 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. 2024 ఎన్నికల్లో వైసిపి తరపున కాటసాని రాంభూపాల్ రెడ్డి, టిడిపి తరపున గౌరు చరిత పోటీ పడే అవకాశం కనిపిస్తోంది. ఇప్పటికే ఇద్దరూ ఒకరి మీద ఒకరు విమర్శలు, ప్రతి విమర్శలు చేసుకుంటున్నారు. దీంతో పాణ్యం రాజకీయం వేడెక్కింది. నోటిఫికేషన్ వచ్చి అభ్యర్థులు పూర్తిస్థాయిలో ఖరారయ్యే వరకు పరిస్థితి ఎలా ఉంటుందో వేచిచూడాలి.

> ఒకే నియోజకవర్గం రెండు జిల్లాల్లోనూ భాగాలుగా విడిపోయింది. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జిల్లాల పునర్విభజనలో సగం కర్నూలు జిల్లాలో, సగం నంద్యాల జిల్లాల పరిధిలోకి వెళ్లింది. ఉమ్మడి కర్నూలు జిల్లా వ్యాప్తంగా అధిక ఓటర్లున్నది కూడా ఆ నియోజకవర్గంలోనే. 2024 ఎన్నికల్లో ఇప్పటి వరకు కాటసాని రాంభూపాల్ రెడ్డి, గౌరు చరిత పోటీపడనున్నారు. అయితే అస్సలు ఘట్టం మొదలయ్యే వరకు కాంగ్రెస్, బిజెపి, స్వతంత్ర అభ్యర్థులు భరిలో ఉంటే పరిస్థితి ఎలా ఉంటుందో చూడాలి.

పాణ్యం నియోజకవర్గంలో కాటసాని రాంభూపాల్ రెడ్డి 2019లో ఆరో సారి ఎమ్మెల్యేగా గెలుపొందారు. టిడిపి తరపున పోటీ చేసిన గౌరు చరితారెడ్డి మీద 43,857 ఓట్ల మెజార్టీతో వైసిపి నుంచి కాటసాని గెలుపొందారు. 2014 ఎన్నికల్లో వైసిపి తరపున గౌరు చరితారెడ్డి, టిడిపి తరపున ఏరాసు ప్రతాప్ రెడ్డి, స్వతంత్ర అభ్యర్థిగా కాటసాని రాంభూపాల్‌రెడ్డి బరిలో నిలవగా కాటసాని మీద 11,647 ఓట్ల మెజార్టీతో గౌరు చరితారెడ్డి గెలిచారు. 2009 ఎన్నికల్లో కాటసాని విజయం సాధించారు. టిడిపి అభ్యర్థిగా పోటీ చేసిన బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి ఓడిపోయారు. ప్రజారాజ్యం అభ్యర్థిగా పోటీ చేసిన విష్ణువర్ధనరెడ్డి మూడో స్థానంతో సరిపెట్టుకున్నారు. 1993లో ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కర్‌రెడ్డి కోసం కాటసాని రాంభూపాల్‌రెడ్డి తన పదవికి రాజీనామా చేశారు. ఆ తరువాత జరిగిన ఉప ఎన్నికల్లో కోట్ల గెలుపొందారు. కోట్ల రెండు సార్లు ఎమ్మిగనూరులో, ఒక సారి డోన్‌లో గెలిచారు. ముఖ్యమంత్రిగా, రాష్ట్ర మంత్రిగా, కేంద్ర మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. పాణ్యం నియోజకవర్గంలో అయ్యపురెడ్డి రెండు సార్లు గెలిచారు. ఆయన మరో సారి నందికొట్కూరు, ఇంకో సారి మిడుతూరులో నెగ్గారు. పాణ్యంలో ఒక సారి కాంగ్రెస్ తరపున అయ్యపురెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఒక సారి ఎంపిగా గెలిచారు. ప్రతిపక్ష నేతగా, మంత్రిగా కూడా పని చేశారు. 1983లో పాణ్యంలో టిడిపి తరపున గెలిచిన చల్లా రామకృష్ణారెడ్డి, 1999, 2004లో కాంగ్రెస్ తరపున కోయిలకుంట్లలో గెలుపొందారు. రాబోయే ఎన్నికలలో ఆశావహులు పెరిగినా టిడిపి నుంచి గౌరుచరిత, వైసిపి కాటసాని రాంభూపాల్‌రెడ్డి ఉంటారని అంటున్నారు. ఇక్కడ గతంలో అత్యధిక అభ్యర్థులు భరిలో ఉన్న సంఘటనలు కూడా ఉన్నాయి. కాబట్టి టిడిపి, వైసిపితోపాటు కాంగ్రెస్, స్వతంత్ర అభ్యర్థులు, బిజెపి కూడా భరిలో ఉండవచ్చని అనుకుంటున్నారు.

మధ్యాహ్న భోజన కార్మికులకు

ఉద్యోగ భద్రత కల్పించాలి

- రాష్ట్ర కార్యదర్శి దయారమాదేవి

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ.26,000 ఇచ్చి, ఉద్యోగ భద్రత కల్పించాలని ఎపి మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దయా రమాదేవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం కర్నూలు కార్మిక కర్షక భవన్‌లో మధ్యాహ్న భోజన పథకం జిల్లా స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన రమాదేవి మాట్లాడుతూ ఎపి మధ్యాహ్న భోజన పథకం కార్మికులు 20 సంవత్సరాల నుండి విద్యార్థులకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ ఉన్నంతలో వేడివేడిగా రుచికరంగా విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని వండిపెడుతున్నారన్నారు. అటువంటి వంట తల్లులకు రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి ఉద్యోగ భద్రత కల్పించలేదన్నారు. కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ తగ్గించటం వల్ల ఆర్థిక భారం ఏజెన్సీలపై పడుతున్నదని, బిల్లులు, వేతనాలు సకాలంలో పడకపోవటం వల్ల వడ్డీ వ్యాపారస్తుల చేతుల్లో మధ్యాహ్నం భోజనం కార్మికులు బలవుతున్నారన్నారు. కేరళ ప్రభుత్వ తరహాలో దేశమంతటా మధ్యాహ్న భోజన కార్మికులకు వేతనాలు వర్తింపచేయాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మరికొన్ని రాష్ట్రాల్లో గ్రాడ్యుటి,పెన్షన్లు, యూనిఫామ్, గుర్తింపు కార్డులు, మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నాయని, ఆంధ్రప్రదేశ్లో కూడా మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు.మంచి ఆహారం అందించాలంటే కనీసం విద్యార్థికి రూ.20 మెనూ ఛార్జీలు పెంచాలని కోరారు. సిఐటియు జిల్లా కార్యదర్శి జె.నాగేశ్వరరావు మాట్లాడుతూ ఒకరూపాయి పావుల నుండి నేటి వరకు ఉచితంగా సేవలు చేస్తున్నారని, ఎప్పటికైనా ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించక పోతారా అనే ఆశతో ఉద్యోగాలు చేస్తున్నారని చెప్పారు. రాజకీయ వేధింపులు, తొలగింపులు చేస్తున్నారని. తనిఖీల సంఖ్య బృందాలు పెరిగాయని, ఉపాధ్యాయులు టీచర్లు వంట తల్లులు వండిన వంటలే తింటున్నారన్నారు. ఈ సమావేశంలో రజియా, లలితమ్మ, అనసూయమ్మ ,లీలావతి, లచ్చుమ్మ ,పార్వతి, సరోజమ్మ ,దేవమ్మ, సుశీలమ్మ, లలితమ్మ, హైమావతి, లింగమ్మ, డబ్ల్యూ రావు, శ్రీరాములు , చంద్రశేఖర్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రాష్ట్ర కార్యదర్శి దయా రమాదేవి

నల్ల చట్టాలను రద్దు చేయాలి

కలెక్టరేట్ ఎదుట సేఫ్టీడ్రైవర్స్ అసోసియేషన్, పిపిఎస్ఎస్ ధర్నా

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

డ్రైవర్లను జైలుకు పంపే నల్ల చట్టాన్ని, సెన్సార్ కెమెరాల ఫైన్లను రద్దు చేయాలని సేఫ్టీ డ్రైవర్స్ అసోసియేషన్ , పట్టణ పౌర సంక్షేమ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం కలెక్టరేట్ ఎదుట గాంధీ విగ్రహం సమీపంలో సేఫ్టీ డ్రైవర్స్ అసోసియేషన్, పట్టణ పౌర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. సేఫ్టీ డ్రైవర్స్ అసోసియేషన్ సౌత్ ఇండియా అధ్యక్షులు ఎస్.అన్వర్‌బాష, పట్టణ పౌర సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఇరిగెనేని పుల్లారెడ్డి, సేఫ్టీ డ్రైవర్ల అసోసియేషన్ జిల్లా నాయకులు ఎం.మహేష్, ఎస్.జహీర్ అహమ్మద్, నాగ సుబ్బారాయుడు మాట్లాడారు. తమను కూడా జైళ్లకు పంపిస్తారేమోనని నల్ల చట్టాలను వ్యతిరేకించేందుకు వైసిపి టిడిపి పార్టీల అధినేతలు భయపడుతున్నారా అని ప్రశ్నించారు. దేశంలో 10 కోట్ల మందికి పైగా ఉపాధి కల్పిస్తున్న ప్రైవేటు రవాణా రంగాన్ని దివాళా తీయించి కార్పోరేట్లకు ఈ రంగాన్ని కట్టబెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందని విమర్శించారు. ముఖ్యమంత్రి ,ఎంపీ , ప్రధానమంత్రి వరకు రాత్రి పగలనక సేవలందిస్తున్న డ్రైవర్లకు ఉరితాడు లాంటి ఈ చట్టాన్ని వ్యతిరేకించాలనే స్పృహ కూడా లేకపోవడం బాధాకరమన్నారు. జగన్ ప్రభుత్వం ప్రైవేటు వ్యక్తుల ప్రభుత్వ ఆదాయం కోసం సెన్సార్ కెమెరాలు పెట్టి ప్రతిరోజు వేలాదిమందిపై జరిమానాలు విధిస్తున్నారన్నారు. డ్రైవర్లను జైల్లోకి పంపించే 106(1),106(2) చట్టాలను సెన్సార్ కెమెరాల ద్వారా వేసిన కోట్లాది రూపాయల జరిమానాలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇలాగే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఈనెల 16న దేశవ్యాప్తంగా జరిగే సమ్మె సమ్మెలో పెద్ద ఎత్తున పాల్గొంటామని హెచ్చరించారు. ఎ.వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఈ ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డ్రైవర్లు, ఓనర్‌కమ్ డ్రైవర్లతోపాటు బి.శంకరయ్య, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న సేఫ్టీ డ్రైవర్స్

మెడికల్ క్యాంపును ప్రారంభించి మాట్లాడుతున్న టి.జి భరత్

అందరి ఆరోగ్యం కోసం ఉచిత వైద్య పరీక్షలు

కర్నూలు టిడిపి ఇంచార్జి టి.జి భరత్

ప్రజాశక్తి కర్నూలు హాస్పిటల్

కర్నూలు ప్రజల ఆరోగ్యం బాగుండాలన్న ఉద్దేశంతోనే తమ గౌరిగోపాల్ హాస్పిటల్‌లో గుండెకు సంబంధించిన వైద్య పరీక్షలను ఉచితంగా చేయిస్తున్నట్లు కర్నూలు టిడిపి ఇంచార్జి టిజి భరత్ తెలిపారు. కర్నూలు 8వ వార్డు పెద్దపడఖానాలో మదీన మెడికల్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెడికల్ క్యాంపును ఆయన ప్రారంభించారు. టిజి భరత్ మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. కరోనా తర్వాత గుండె జబ్బులు పెరిగిపోయిన నేపథ్యంలో తమ వైద్యశాలలో ఉచిత వైద్య పరీక్షలు చేస్తున్నామన్నారు. పార్టీలతో సంబంధం లేకుండా ఇలాంటి వైద్య శిబిరాలు ఎవరు పెట్టినా సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. కార్పొరేటర్ పరమేష్, జుబేర్, చేపల రమేష్, కస్తూరి వెంకటేశ్వర్లు, నాగార్జున, బూత్‌ఇంచార్జీలు, ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

దూదేకులకు సముచిత స్థానం కల్పించాలని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన

దూదేకులకు 2 ఎంపీ, 5 ఎమ్మెల్యే టికెట్లు ఇవ్వాలి

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్: దూదేకుల సామాజిక తరగతికి రాష్ట్రంలో రెండు ఎంపీ, 5 ఎమ్మెల్యే టికెట్లను కేటాయించాలని, అలా కేటాయించిన పార్టీలకే తమ మద్దతు ఉంటుందని ఆంధ్రప్రదేశ్ బిసి ముస్లింల సంక్షేమ సంఘం నాయకులు దూదేకుల నూర్‌బాష డిమాండ్ చేశారు. ఆదివారం సాయంత్రం కర్నూలు నగరంలోని జిల్లా పరిషత్తు ఎంపిపి హాల్లో దూదేకుల సంఘం ఆధ్వర్యంలో సామాజిక చైతన్య సదస్సును నిర్వహించారు. అనంతరం జిల్లా పరిషత్తు కార్యాలయం నుంచి నగరంలోని పాత బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ర్యాలీని నిర్వహించారు. అనంతరం మౌన దీక్షను చేపట్టారు. దూదేకుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పీర్ మహమ్మద్, విశ్రాంత డిఎస్‌పి మహబూబ్ బాషా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్ని ప్రభుత్వాలు మారుతున్నా దూదేకుల నూర్‌బాషాల సామాజిక తరగతిలో ఎలాంటి మార్పు లేదన్నారు. సామాజిక ఆర్థిక రాజకీయ అంశాల్లో నేటికీ వెనకబాటుతనాన్ని, పేదరికాన్ని అనుభవిస్తూనే ఉన్నారన్నారు. అనంతరం దూదేకుల ఉద్యోగుల సంఘాల జిల్లా కార్యదర్శి సిద్దయ్య మాట్లాడుతూ దూదేకులకు విద్య అవకాశాలను పెంపొందించాలన్నారు. అందుకు అనుగుణంగా ఉచితంగా స్టడీ సెంటర్లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

8,9 తేదీల్లో కర్నూలులో బాలోత్సవం

-వేడుకలకు 3వేలమంది విద్యార్థులు

-బాలోత్సవ నిర్వాహణ కమిటీ వెల్లడి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఫిబ్రవరి 8,9 తేదీల్లో నిర్వహించనున్న కర్నూలు మూడవ బాలోత్సవం వేడుకలను ఇండస్ పాఠశాలలో నిర్వహించనున్నట్లు బాలోత్సవ కమిటీ అధ్యక్షుడు బడేసాహెబ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి కెంగారమోహన్ ఉపాధ్యక్షులు పత్తి ఓబులయ్యలు వెల్లడించారు. ఆదివారం కర్నూలు లలిత కళా సమితిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. బాలోత్సవాన్ని పండుగగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. రెండు రోజులపాటు జరిగే ఈ ఉత్సవాలలో కర్నూలు డివిజన్ పరిధిలోని 250 పాఠశాలలు పాల్గొంటాయని పేర్కొన్నారు. దాదాపుగా 3000 మంది విద్యార్థులు రెండు రోజులపాటు జరిగే ఉత్సవాల్లో భాగస్వామ్యం అవుతున్నారని పేర్కొన్నారు. మొదటిరోజు జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన జాతీయ పతాక ఆవిష్కరణ చేసి ఉత్సవాలను ప్రారంభిస్తారన్నారు. బాలోత్సవాల నిర్వహణకు మూడు వేదికలు సిద్ధం చేశామని, ప్రధాన వేదిక మాంటిస్సోరి విద్యాసంస్థల అధినేత కళ్యాణమ్మ పేరుతో, రెండో వేదిక జెవివి, యుటిఎఫ్ సీనియర్ నాయకులు చెన్నకేశవరెడ్డి కళావేదికగానూ, మూడో వేదిక యుటిఎఫ్ ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ పేరుతో ఏర్పాటు చేశామన్నారు. రెండో రోజు జరిగే ఉత్సవాలలో పాఠశాల విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ మువ్వా రామలింగం పాల్గొంటా రన్నారు. బాలోత్సవ గౌరవ అధ్యక్షులు జి.పుల్లయ్య, రాజశేఖర్, ప్రముఖ వైద్యులు డాక్టర్ భరత్, డాక్టర్ సతీష్, డాక్టర్‌వినోద్ పాల్గొంటా రన్నారు. విద్యార్థులకు ప్రధానంగా మన సంస్కృతి సంప్రదాయాలపై అవగాహన కల్పించేందుకు, సృజనాత్మక వెలికితీసేందుకు ఈ ఉత్సవాలను నిర్వహిస్తున్నా మన్నారు. విద్యార్థులు అధికంగా పాల్గొనేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని కోరారు. దాదాపు పన్నెండు ఈవెంట్లలో విద్యార్థులు పాల్గొంటారని వివరించారు. విద్యార్థులకు డ్యాన్స్ సింగింగ్ పోటీలతోపాటు వ్యాసరచన, వక్తృత్వ పోటీలతో పాటు అనేక అంశాలలో ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో కమిటీ ప్రధాన కార్యదర్శి జెఎన్.శేషయ్య, యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షుడు కె.సురేష్ కుమార్ ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఎం.పి బసవరాజు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న పత్తిఓబులయ్య, వేదికపై నిర్వాహక కమిటీ నాయకులు

రైతులను దగా చేసిన వైసిపి ప్రభుత్వం

కేంద్ర మాజీ మంత్రి కోట్ల జయ సూర్యప్రకాష్ రెడ్డి

కాటసాని అరాచకాలను తిప్పికొట్టాలి

టిడిపి ఆత్మీయ సమ్మేళనంలో వక్తలు

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్ : రాష్ట్రంలో వైసిపి పాలనలో రైతులు దగపడ్డారని టిడిపి జాతీయ ఉపాధ్యక్షులు కేంద్ర మాజీ మంత్రి కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి అన్నారు. ప్రజావేదిక కూల్చటం నుండి నేటి వరకు రుషి కొండను గుండుకొట్టడంతో పాటు మైనింగ్, ఇసుక, భూములు కబ్జాలు చేయడం తప్ప అభివృద్ధికి నోచుకోలేదన్నారు. పాణ్యం నియోజకవర్గంలో ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి అరాచకాలను తిప్పికొట్టాలని, రాబోయే ఎన్నికల్లో గౌరుచరితను అఖండ మెజారిటీతో గెలిపించుకోవాలని కల్లూరు మండలం పుసులూరు గ్రామంలో ఆదివారం గ్రామ నాయకులు పల్లె ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన టిడిపి ఆత్మీయ సమ్మేళనంలో వక్తలు అభిప్రాయపడ్డారు. నంద్యాల పార్లమెంటు ఇన్‌ఛార్జి మాండ్ర శివానందరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు బిసి జనార్దన్ రెడ్డి, గౌరు చరిత,వెంకటరెడ్డి దంపతుల సమక్షంలో పుసులూరు గ్రామానికి చెందిన పల్లే ప్రభాకర్ రెడ్డి అనుచరులు, పెద్దపాడు గ్రామానికి చెందిన వైసిపి నాయకులు, డిప్యూటీ మేయర్ శ్రీధర్‌రెడ్డి ముఖ్య అనుచరుడు మల్లికార్జునతో పాటు పుసులూరు, బొల్లవరం, యాపర్ల పాడు, లోద్దిపల్లే గ్రామాల నాయకులు కార్యకర్తలు భారీగా టిడిపిలో చేరారు. వారందరికీ టిడిపి కండువాలు గప్పి ఆహ్వానం పలికారు. గౌరుచరిత మాట్లాడుతూ కాటసాని బినామీలు అందరూ ఆస్తులు, భూములు, అసైన్డ్ భూములు, ఖాళీ స్థలం కనిపిస్తే చాలు కబ్జాలు చేయడమే పనిగా పెట్టుకున్నారని ఆగ్రహం చెందారు. నందికొట్కూరు ఇంచార్జి గౌరు వెంకట రెడ్డి మాట్లాడుతూ కల్లూరు మండలం,పుసులురు గ్రామానికి చెందిన పల్లె ప్రభాకర్ రెడ్డి ఇటీవలే వైసిపిని వీడి టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు సమక్షంలో చేరిన విషయం అందరకి విధితమే. కాని వైసిపి బాధితులకు ఎల్లవేళలా టిడిపి అండగా నిలుస్తుందని చెప్పారు. మాజీ ఎమ్మెల్యే బిసి జనార్దన్ రెడ్డి మాట్లాడారు. కాటసాని రాంభూపాల్ రెడ్డి సహకారం అందించామని ప్రచారం చేసుంటున్నట్లు తెలుస్తోందన్నారు. ఆయన ద్వారా ఏ సహకారం అందించారో చెప్పాలన్నారు. నంద్యాల పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు కె.పార్వతమ్మ మాట్లాడారు. కర్నూలు టిడిపి ఇన్‌చార్జి టిజి.భరత్, ఇటీవల టిడిపిలో చేరిన కెవి.సుబ్బారెడ్డి, కల్లూరు అర్బన్, కల్లూరు, ఓర్వకల్లు గడివేముల,పాణ్యం, మండలాల పరిధిలోని అన్ని గ్రామాల టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కల్లూరు మండలం నేరవాడలో గౌరువెంకట్‌రెడ్డి దంపతుల సమక్షంలో మాచిరెడ్డి కాంత్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో వైసిపి కీలక నేతలు టిడిపిలో చేరారు. గ్రామ ముఖ్య నాయకులు మాజీ సర్పంచి అల్లాబకష్, లక్ష్మిరెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, రాఘవరెడ్డి పోతు రెడ్డి మహేశ్వర్ రెడ్డి, రమేశ్ రెడ్డి, గోపి గోపీనాథ్ రెడ్డి, ఎల్లారెడ్డి అల్లిపీరా, రత్నారెడ్డి,చిన్న హుస్సేన్, నడిపి హుస్సేన్, గోకులపాడు వైసిపి ఎంపిటిసి లక్ష్మీదేవి, శేఖర్ రెడ్డి సర్వేశ్ రెడ్డి,షబ్బీర్ హుస్సేన్, షబ్బీర్ బాషా, చేరారు వీరందరిని గౌరు దంపతులు టిడిపి కండువాలు కప్పి స్వాగతం పలికారు.

కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్ సమక్షంలో వైసిపిలో చేరిన టిడిపి కుటుంబాలు

వైసిపిలోకి 60 టిడిపి కుటుంబాలు

కండువాలతో ఆహ్వానించిన ఎమ్మెల్యే హాఫిజ్ ఖాన్

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్: టిడిపి నుంచి వైసిపిలోకి 60 కుటుంబాలు ఆదివారం చేరాయి. 2వ వార్డు సుబెదార్ వీధి, అలీషార్‌బాగ్ నుండి వచ్చిన వారికి కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. 2వ వార్డు ఇన్‌చార్జి జిల్లా వక్ఫ్‌బోర్డు మెంబర్ ఫైరోజ్ ఆధ్వర్యంలో క్రికెట్ కిట్లను ఎమ్మెల్యే అందజేశారు. టిడిపి నుండివైసిపిలో చేరిన వారిలో జావీద్, మక్బూల్, మొహమ్మద్, అయూబ్, అంజాద్, మహబూబ్, ఉమర్, అహ్మద్, సాదిక్, అజ్మత్, ఇక్బాల్, అబ్దుల్లాహ్, షేక్షా, మాలిక్, ఫిరోజ్, వారి మిత్ర బృందం ఉన్నారు. వైసిపి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఆకర్షితులమై వైసిపిలో చేరామని తెలిపారు. స్థానిక వార్డు ఇంచార్జి వక్ఫ్‌బోర్డు మెంబర్ ఫైరోజ్, ఖాజాఖాన్, షబ్బీర్ ఖాన్, అనురాధ, సురేష్, హుస్సేన్, హుస్సేన్, ఇక్బాల్, హర్షియా, షాహీన్‌షా, ఖాదర్, రాము, రవి, కార్పొరేటర్లు, పార్టీ నాయకులు ఉన్నారు.

50 మంది మహిళలకు గ్యాస్‌స్టౌలు, సిలిండర్లు పంపిణీ

కర్నూలు ఎమ్మెల్యే ఎంఏ హాఫీజ్ ఖాన్ చేతుల మీదుగా రెండవ వార్డు వైసిపి ఇన్చార్జి టిఎండి ఫైరోజ్ సుమారు 50 మంది పేద మహిళలకు ఉచితంగా వంటగ్యాస్ సిలిండర్లను, స్టవ్‌లను పంపిణీ చేశారు. ఈ మేరకు వార్డు మహిళలు వారికి కృతజ్ఞతలు తెలిపారు.

గ్యాస్ స్టౌలు పంపిణీ చేస్తున్న హాఫీజ్‌ఖాన్

డిఐజిని కలిసిన ఎస్‌పి కృష్ణకాంత్

ప్రజాశక్తి- కర్నూలు క్రైమ్

కాకినాడ ఎపిఎస్‌పి 3 వ బెటాలియన్ కమాండెంట్ గా పని చేస్తూ బదిలీ పై ఆదివారం కర్నూలుకు చేరిన కర్నూలు రేంజ్ డిఐజి సిహెచ్.విజయరావును కర్నూలు జిల్లా ఎస్‌పిజి.కృష్ణకాంత్ మర్యాద పూర్వ కంగా కలిశారు. కర్నూలు, బి.క్యాంపులోని పోలీసు అతిథి గృహానికి చేరుకున్న డిఐజికి అడిషనల్ ఎస్‌పి అడ్మిన్ నాగరాజు, డిఎస్‌పిలు, సిఐలతో కలిసి స్వాగతం పలికారు.గతంలో పని చేసిన కర్నూలు రేంజ్ డిఐజి ఎస్. సెంథిల్ కుమార్ ఎపి ఆక్టోపస్ డిఐజి గా బదిలీ పై వెళ్ళారు. సోమవారం ఉదయం 9 గంటలకు కర్నూలు రేంజ్ కొత్త డిఐజి సిహెచ్. విజయరావ్ బాధ్యతలు చేపట్టనున్నారు. డిఐజిని కలిసిన వారిలో అడిషనల్ ఎస్‌పి అడ్మిన్ నాగరాజు, కర్నూలు సబ్ డివిజన్ డిఎస్‌పి విజయశేఖర్, స్పెషల్ బ్రాంచ్ సిఐ నాగరాజ్ యాదవ్ ఉన్నారు.

శిలాఫలం ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి తదితరులు

విలేజ్ క్లీనిక్‌తో గ్రామంలో నాణ్యమైన వైద్యం

- ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి

ప్రజాశక్తి - మంత్రాలయం

ప్రతి గ్రామంలో విలేజ్ క్లీనిక్‌ల నిర్మాణంతో ప్రజలందరికి నాణ్యమైన ఆరోగ్య చికిత్సలు అందుబాటులో ఉన్నాయని ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండల పరిధిలోని వగరూరు లో నూతనంగా నిర్మించిన వైఎస్సార్ హెల్త్ క్లినిక్ భవనాన్ని వైసిపి రాష్ట్ర యువ నేత వై ప్రదీప్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ పాలనలో సంక్షేమ పథకాలు నేరుగా లబ్ధిదారులకు చేరుతున్నాయని విద్య వైద్యానికి ప్రాధాన్యత ఇస్తున్న విషయం తెలిసిందే అన్నారు. వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండలాధ్యక్షులు భీమిరెడ్డి ఇంచార్జీ విశ్వనాథ్ రెడ్డి, నాయకులు దశరథరెడ్డి, ఎస్ఐ వేణు గోపాల్ రాజ్ సార్, పీఆర్ డిఈ అశ్వ ధామ, ఏఈ నర్సింహులు, గ్రామ ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామస్తులతో మాట్లాడుతున్న సీఐ,ఎస్ఐ, సిబ్బంది

శాంతి భద్రతల పరిరక్షణకే కార్డెన్ సెర్చ్

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

శాంతి భద్రతల పరిరక్షణ కోసమే కార్డన్ సెర్చ్ నిర్వహిస్తున్నట్లు ఆదోని తాలూకా సీఐ నిరంజన్ రెడ్డి అన్నారు. జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్ ఆదేశాల మేరకు ఆదోని డిఎస్పి శివనారాయణ్ స్వామి పర్యవేక్షణలో పెద్దతుంబలం పోలీసుస్టేషన్ పరిధిలోని ఆదివారం కుప్పగల్,పెద్దతుంబలం గ్రామాలలో కార్డెన్ సెర్చ్ నిర్వహించా మన్నారు. అనంతరం తాలూకా సీఐ నిరంజన్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ అను మానితుల ఇళ్లలో సోదాలు జరపగా పెద్దతుంబలం గ్రామానికి చెందిన నరసయ్య, తిక్కయ్య అనే వ్యక్తుల ఇళ్లలో 102 ప్యాకెట్ల కర్ణాటక టేట్రా ప్యాకెట్ ప్యాకెట్లను స్వాధీనం చేసుకొని వారి పై రెండు కేసులు నమోదు చేశామన్నారు. ప్రజల సంక్షేమం,రక్షణ కోసమే పోలీసులు అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. గ్రామాలలో అసాంఘిక కార్యకలాపాలు సాగించే అవకాశం లేకుండా నిఘా ఏర్పాటు చేసి, చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దతుంబలం ఎస్సై పీరయ్య,ఇస్వి ఎస్సై శ్రీనివాసులు తాలూకా సిబ్బంది పోలీసులు పాల్గొన్నారు.

'అపోలో ఫార్మసీ సేవలు అమోఘం'

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

అపోలో ఫార్మసీ సేవలు అమోఘమని శిల్ప హాస్పిటల్ నిర్వాహకురాలు డాక్టర్ శిల్ప, మధుమేహ వైద్య నిపుణురాలు డాక్టర్ జశ్విత చౌదరి పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని హెచ్‌బిఎస్ కాలనీలో నాలుగవ అపోలో నూతన ఫార్మసీని ప్రారంభిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అపోలో ఫార్మసీ 24 గంటలు తెరిచి ఉంటుందని, అలాగే ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించి సేవలందిస్తుందన్నారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అపోలో ఫార్మసీ సీనియర్ మేనేజర్లు మల్లికార్జున్ శెట్టి, సుధాకర్ ఎగ్జిక్యూటివ్ సిబ్బంది ఆనంద్, చంద్రశేఖర్, ఉమాపతి తదితరులు పాల్గొన్నారు.

ఫార్మసీని ప్రారంభిస్తున్న డాక్టర్ శిల్ప

నకిలీతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

- టిడిపి రాష్ట్ర రైతు విభాగం అధికార ప్రతినిధి నరవ రమాకాంత రెడ్డి

ప్రజాశక్తి - పెద్దకడబూరు

నిరసన తెలుపుతున్న రమాకాంత రెడ్డి

నకిలీ విత్తనాలు సాగుచేసి నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని టిడిపి రాష్ట్ర రైతు విభాగం అధికార ప్రతినిధి నరవ రమాకాంత రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం రైతులతో కలసి ఎమ్మిగనూరులో నకిలీ విత్తనాలు అమ్మిన గణేష్ ట్రేడర్స్ ఫెర్టిలైజర్ షాపు ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ ట్రేడర్స్ ఫెర్టిలైజర్ షాపు యజమానులు నకిలీ పుచ్చకాయ విత్తనాలను పెద్దకడబూరు గ్రామానికి చెందిన దాసరి శ్రీనివాసులు, క్రాంతికుమార్ అనే రైతులకు 90రోజుల్లో పంట రోజులలో దిగుబడి వస్తుందని విక్రయించారన్నారు. రైతులు ఎకరాకు రూ.70వేల వరకు పెట్టుబడి పెట్టారని, 70రోజులు అయినా ఇప్పటి వరకు పంటకు ఎలాంటి పూత రాలేదని ఏలాంటి కాపు లేకుండా పంట ఉందని ఆయన అన్నారు. ఈ విషయాన్ని విత్తనాల దుకాణ యజమానులకు రైతులు వివరించటంతో విత్తనాలు ఫెయిల్ ఆయ్యాయని తాము ఏమి చేయ్యలేమని చెప్పా రన్నారు. ప్రభుత్వం ఆదుకొని నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఏసేపు, నరసన్న, సత్యన్న, ముక్కన్న, బజారప్ప, నాగరాజు రైతులు పాల్గొన్నారు.

కారు ఢీకొని బాలుడు మృతి

- మరొక చిన్నారికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి-ఆలూరు

మృతి చెందిన బాలుడు

మండలంలోని హులేబీడు గ్రామంలో కారు ఢీకొని ఆదివారం ఉదయం బాలుడు మోద్దీన్ (13) మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. లక్ష్మీ,బోయ పెద్ద బాబయ్య దంపతు లకు ఇద్దరు కూతుళ్లు, ఒక కొడుకు ఉన్నారు. బాలుడి తండ్రి, అక్కళ్ళు బతుకుదేరువు కొరకు గుంటూరుకు వలస వెళ్లారు. ఇంటి దగ్గర తల్లితో పాటు ఉండి గ్రామంలోని జడ్పీ హైస్కూల్‌లో 6వ తరగతి చదువుతుండేవాడు. ఆదివారం సెలవు కావడంతో మిత్రుడు గణేష్ తో కలసి సైకిల్‌పై గ్రామ శివారులో బహిర్భూ మికి వెళ్లి తిరిగి వస్తుండగా రాయచూరు నుంచి బళ్లారి వైపు వెళ్తున్న కెఏ 35 –డి 3147 నంబర్ గల కారు ఢీ కొనడంతో ఇద్దరు తీవ్ర గాయలు కాగా మోద్దిన్ పరిస్తితి విషమంగా మారడంతో ఆదోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మరో బాలుడు గణేష్ తీవ్ర గాయాలతో చికిత్స పొందుతు న్నాడు. కారు డ్రైవర్ ప్రమాదం జరిగిన వెంటనే తిరిగి ఆదోని వైపు వెళ్తుండగా మనేకుర్తి గ్రామస్థులు సమాచారం తెలియడంతో కారును పట్టుకొని పోలీసులకు అప్పజెప్పారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో అందరిముందు ఆడుకొంటు ఉండే ముద్దుల కొడుకు ప్రమాదంలో మరణించడంతో తల్లి రోదనతో అందటిని కంట తడి పెట్టించాయి.

బుట్టా రేణుకకు సహకరించండి

- రజకులకు ఇళ్ల పట్టాల పంపిణీలో ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవ రెడ్డి

పట్టాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే, తహశీల్దార్ తదితరులు

ప్రజాశక్తి - గోనెగండ్ల

రాబోయే ఎన్నికల్లో వైసిపి అభ్యర్థిగా బుట్టా రేణుకను అధిష్ఠానం ప్రకటించిందని ఈ మేరకు తనకు సహకరించినట్లే వారికి సహకరించాలని ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి నాయకులను, కార్యకర్తలను, ప్రజలను కోరారు. మండల కేంద్రమైన గోనెగండ్లలో రజకులకు ఇంటి స్థలాల పట్టాలను ఎమ్మిగనూరు ఎమ్మెల్యే ఆదివారం పంపిణీ చేశారు. గోనెగండ్లలోని నరసింగప్ప కొండ వద్ద 100 పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి మాట్లాడుతూ 1992లో అప్పటి ఎమ్మెల్యే పి శేషిరెడ్డి 33 మందికి పట్టాలను పంపిణీ చేశారని, వివిధ కారణాలతో ఆ ప్రక్రియ నిలిచిపోయిందని, గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు ఒక్కొక్కరికి సెంటున్నర చొప్పున వందమందికి ప్రస్తుతం పట్టాలను పంపిణీ చేశామని అన్నారు. ప్రజలు తనకు సహకరించారు తాను వారికి సహాయం చేశానని అన్నారు. రాబోయే ఎన్నికల్లో వైయస్సార్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గం అభ్యర్థిగా బుట్టా రేణుకను ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రకటించారని తనకు సహకరించినట్లే ఆమెను కూడా ఆదరించి వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు.

తహసిల్దార్ వేణుగోపాల్‌కు వీడ్కోలు

మండలంలో గత మూడు సంవత్సరాలుగా తహసీల్దారుగా పనిచేసే ఎన్నికల బదిలీపై అనంతపురం జిల్లాకు వెళుతున్న ఏ వేణుగోపాల్‌కు శాలువా పూలమాల లతో సన్మానించి వీడుకోలు పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నస్రుద్దీన్, సింగిల్ విండో చైర్మన్ తిరుమలరెడ్డి, వైకాపా నాయకులు బందే నవాజ్, భాస్కర్ రెడ్డి, ఎస్బి మన్సూర్, చాకలి శివరాముడు అడ్వకేట్ వెంకటేష్ పాల్గొన్నారు.

అవకాశం ఇస్తే ఆదోని అభివృద్ధికి అహర్నిశలు కృషి

- ప్రజా సమస్యలపై పోరాటానికి యువత భాగస్వాములు కావాలి

- 'మీ ప్రశ్న - మా జవాబు..మీ సూచన - మా కార్యాచరణ'లో జనసేన నేత మల్లప్ప

ప్రజాశక్తి - ఆదోని

సమస్యను మల్లప్పకు వివరించిన ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు

అవకాశం ఇస్తే ఆదోని నియోజక అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తామని జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి మల్లప్ప అన్నారు. ఆదివారం జనసేన నాయకులు తహెర్ అలీ అధ్యక్షతన రానున్న ఎన్నికల్లో మా విధానం, మేం చేయబోయే అభివృద్ధిపై 'మీ ప్రశ్న – మా జవాబు..మీ సూచన – మా కార్యాచరణ' కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి యువత నుంచి సలహాలు సూచనలు కోరి కొత్త రాజకీయ ఒరవడికి నాంది పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. అన్ని రాజకీయ పార్టీలు ఈ విధానాన్ని అవలంబించి నాణ్యత రాజకీయాలు చేయాలని రాజకీయ విశ్లేషకులు ఇచ్చారు. ముఖ్యంగా ఈ కార్యక్రమంలో అనేకమంది పట్టణ యువకులు ఉపాధ్యాయులు అధ్యాపకులు వ్యాపారవేత్తలు విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొని తమ సలహాలను సూచనలను అందజేశారు. ఆదోని పట్టణం అభివృద్ధిపై మీ ప్రణాళిక ఏమిటని విద్య,ఉద్యోగ, ఉపాధిపై మీ ప్రణాళిక ఏమిటని జనసేన ఇన్చార్జిను హాజరైన సుశీల్ కుమార్, శ్రీనివాసులు ప్రశ్న లేవనెత్తారు. స్నేహ పూర్వక వాతావరణంలో రాజకీయాలు ఉండాలని మల్లప్ప సమాధానం ఇచ్చారు. జనసేన టిడిపిలో అధికారంలోకి వస్తే ప్రతి నెల అన్ని ప్రాంతాల్లో పర్యటిస్తామని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతిపక్ష పార్టీలను పోటీ చేయకుండా అడ్డుకోమని ముందుగా వారి నామినేషన్ల ప్రక్రియ పూర్తి చేయించి తర్వాతనే నామినేషన్లు వేస్తామన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలకు ప్రతిపక్షాలకు అందరికీ సమానమైన గౌరవం ఇస్తామని మల్లప్ప స్పష్టం చేశారు. స్వయం ఉపాధి కోసం పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేస్తానని ముఖ్యంగా వలసల నివారణకు ఈ ప్రాంతంలో ఉన్న భూముల అభివృద్ధి కోసం సాగునీటిని సాధిం చడానికి ఇప్పటికే నిర్మాణం ఉన్న వేదవతి, ఆర్డీఎస్, గుండ్రేవుల సాగునీటి ప్రాజెక్టుల పథకాలను పూర్తి చేయించేందుకు నిరంతరం కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు. ఈ ప్రాంతంలో విద్యాభివృద్ధి కోసం అంగన్వాడీ స్థాయి నుంచి ఉన్నత విద్య వరకు ప్రత్యేక పర్యవేక్షణ చేస్తామని ప్రతి ఒక్కరికి విద్యను అందించేందుకు ముందుంటా మన్నారు. ఎమ్మెల్యే, ఎంపీపీ, మున్సిపల్ చైర్మన్ లు సర్పంచు, ఎంపీటీసీ ,జడ్పిటిసి ,కౌన్సిలర్ లతో అధికారులకు సరైన సఖ్యత లేకపోవడం తోనే ఈ ప్రాంతంలో తాగు, సాగునీరు, విద్య వైద్యం పరంగా వెనకబడి ఉన్నామన్నారు. బైపాస్ రోడ్డు నిర్మాణం గత 18 సంవత్సరాలు నుంచి అందరూ ఎదురు చూస్తూనే ఉన్నారని తాము అధికారంలోకి వస్తే దానిని పూర్తి చేస్తామన్నారు. ముఖ్యంగా తమ విధానం అభివద్ధి పనులకు శంకుస్థాపన చేయడం భూమి పూజలు చేయడం వాటిని వదిలేయడం కాదని వాటిని పూర్తి చేయడం వాటి ఫలాలను ప్రజలు అందించడమే లక్ష్యం అన్నారు. కుల వ్యవస్థ నిర్మూలనకు అంటరానితనం నిర్మూలనకు అందరితో కలిసి పోరాడతానన్నారు. ఆర్‌సిసి రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు టిడిపి నేత శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ రానున్న కాలంలో ఈ దేశాన్ని యువతే ముందుండి రానున్న రోజుల్లో నడిపించాలని ప్రశ్నించే తత్వం అలవాటు చేసుకోవాలని చెప్పారు. ప్రజా సమస్యలపై పోరాటానికి యువత భాగస్వాములు కావాలని భగత్ సింగ్‌ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. జనసేన ఇన్చార్జి మల్లప్ప కార్యక్రమంలో అడిగిన ప్రతి ప్రశ్నలకు సమాధానాలు చెప్పారు. ఈ కార్యక్రమంలో సాయి ప్రసాద్ పులి రాజు ,రాజశేఖర్, తరుణ్ ప్రకాష్ ఎస్ఎఫ్ఐ శీను, టీఎన్ఎస్ఎఫ్ నాయకులు సూర్య, తేజ, రమేష్ ఉదయ్ మహేష్ ఉన్నారు.

వాల్మీకి హక్కుల కోసం ఉద్యమం

- వాల్మీకుల న్యాయ మహాపాదయాత్ర సాధన కమిటీ

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

మహా పాదయాత్ర సాధన కమిటీ కన్వీనర్ ఏన్. పరమేష్ నాయుడు

పార్టీలకతీతంగా వాల్మీకుల ఎస్టీ రిజర్వేషన్ అంశంపై ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందని వాల్మీకుల న్యాయ మహాపాదయాత్ర సాధన కమిటీ కన్వీనర్ పరమేష్ నాయుడు అన్నారు. ఆదివారం ఆదోని మండలంలోని చిన్న హరివాణం, చిన్న గోనెహల్ గ్రామాలలో స్థానిక వాల్మీకి నాయకులతో కలిసి వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పరమేష్ నాయుడు మాట్లాడుతూ ఫిబ్రవరి 8వ తేదీన వాల్మీకి మహా న్యాయ పాదయాత్ర ఆదోని మండలం పెద్ద తుంబలం గ్రామం నుండి ఆదోని సబ్ కలెక్టర్ ఆఫీస్ వరకు కొనసాగుతుందని ఈ కార్యక్రమానికి వాల్మీకి యువత పెద్ద ఎత్తున తరలివచ్చి తమ ఐక్యతను చాటి చెప్పడంతో పాటు ప్రభ ుత్వానికి గట్టిగా వినిపించేటట్టు చేయాలని కోరారు. కేవలం ఎన్నికల సమయంలో మాత్రమే వాల్మీకులను ఎస్టీల జాబితాలో చేర్చుతామని హామీ ఇస్తున్నారని అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపిన తర్వాత కేంద్రంపై ఒత్తిడి చేయడంలో ఇరు పార్టీలు విఫలమయ్యాయన్నారు. సీఎం జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీని ఎన్నికల గెజిట్ నోటిఫికేషన్ లోపు వాల్మీకి రిజర్వేషన్‌ను రాష్ట్రంలో అమలులోకి తీసుకొని రావాలని కోరారు. ఇందుకోసం కేంద్రంపై ఒత్తిడి చేసి వాటి యొక్క అమలుకు కృషి చేయాల న్నారు. ఎన్నికల సమయంలో వాల్మీకి,బోయలను ఓటు బ్యాంకుగా మాత్రమే చూ డొద్దన్నారు. నాటి బ్రిటిష్ పాలనలో పాలెగాళ్లుగా, వాల్మీకి బోయలు దళితులుగా, గిరిజన బిడ్డలుగా అటవీ ప్రాంతంలో జీవనం సాగించే వారిని గుర్తు చేశారు. మారుతున్న కాలానికి అనుగుణంగా అగ్రవర్ణాలకు, కరణాలకు, రాజకీయ పార్టీలకు, అంగరక్షకులుగా ప్రాణాలను తణప్రాయంగా వదిలిపెడుతున్నారన్నారు. ఫిబ్రవరి 8న సబ్ కలెక్టర్ ఆఫీసు ముందు జరిగే మహాధర్నాకు జిల్లా నలుమూలల నుండి వాల్మీకి నాయకులు కదిలి రావాలని కోరారు.

పుల్లాపురం తాగునీటి సమస్య పరిష్కారం

- గ్రామ సర్పంచ్ అరుణ్ కుమార్

ప్రజాశక్తి - దేవనకొండ

బోరు వేయిస్తున్న సర్పంచి అరుణ్ కుమార్

మండల పరిధిలోని తెర్నేకల్ పంచాయతీ మజారా గ్రామం పుల్లాపురానికి గత అనేక ఏళ్లుగా నెలకొన్న మంచినీటి సమస్య పరిష్కారం చేసినట్లు గ్రామ సర్పంచ్ అరుణ్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ నిధులతో మంచినీటి బోరు వేయడంతో నేటి సమస్య పరిష్కారం అయిందన్నారు. మంచి నీటి సమస్యను తీర్చాలని ఒక దృఢకల్పంతో పట్టు వీడని విక్రమార్కులా మంత్రి గుమ్మనూరు జయరాం విన్నవించుకొని ఆయన సహాయంతో 4 సార్లు బోర్లు వేయించిన చుక్క నీరు కూడా పడలేదని, మంచి నీటి సమస్యను తీర్చాలని ఒక దృఢకల్పంతో పట్టు వీడని విక్రమార్కులా గ్రామ పంచాయతీ నిధులు తో వేయాలని నిర్ణయించుకొని బోర్ వెయ్యగా మంచినీరు పడడంతో పుల్లాపురం గ్రామ ప్రజల నీటి కష్టాలు తీరనున్నట్లు తెలిపారు.

గుండె వైద్య శిబిరానికి విశేష స్పందన

- 106 మందికి వైద్య పరీక్షలు

- మధు హాస్పటల్ డాక్టర్ అరుణ

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ అరుణ

కర్నూలు జిల్లా ఆదోని పట్టణం లోని మధు హాస్పటల్ గుండె వైద్య నిపుణురాలు డాక్టర్ అరుణ సహకారంతో ఎమ్మిగనూరు పట్టణం సోమప్ప సర్కిల్ బాబా మెడికల్ షాప్ వెనక ఉన్న షాప్‌లో ఉచిత గుండె వైద్య శిభిరం నిర్వహిం చారు. ఆదివారం ఉదయం నుండి సాయంత్రం వరకు జరిగిన ఉచిత గుండె వైద్య శిబిరంకు దాదాపు 106 మంది హాజరై వైద్య పరీక్షలు చేయించుకున్నారు. గుండె వైద్య నిపుణురాలు డాక్టర్ అరుణ గుండె వైద్య పరీక్షలు చేశారు. ఈసిజీ,స్కానింగ్,2 డీఇకో, షుగర్, బిపి పరీక్షలు చేశారు. వీరందరికీ ఉచితంగా మందులను అంద జేశారు. ఈ సందర్భంగా డాక్టర్ అరుణ మాట్లాడుతూ వైద్య పరీక్షలు చేసిన వారులో కొందరికి గుండె సమస్యలు ఉన్నట్లు వైద్య పరీక్షలలో బయటపడింది. ఒక అబ్బాయికి ఓపెన్ హార్ట్ ఆపరేషన్ అవసరం ఉంటుందని తెలిపారు. వీరికి తిరుపతిలో ఆపరేషన్ చేసుకోవడానికి వెళ్ళాలని సూచించారు. ఆదోని పట్టణం నిర్మల్ టాకీస్ వెనక ఎస్కేడి కాలనీలోని మధు హాస్పటల్‌లో ఇసిజీ, 2డి ఇకో, టిఎంటి,హుల్డర్ స్టడీ, అబ్లేషన్, కరోనరి అంజయోగ్రం,కరోనరీ అంజయోగ్రం ప్లాస్ట, స్టంటింగ్ ఇల్పాంటేశన్,ఇంటర్నల్ కార్డియాక్, డిఫిబ్బిలెటర్, కార్డియాలజీ, క్యాత్ల్యాబ్, ఫెస్ మేకర్ సేవలు ఉన్నట్లు తెలిపారు. బాబా మెడికల్ షాప్ నిర్వాహకులు బాబా జబిఉల్లా, మధు హాస్పటల్ మార్కెటింగ్ మేనేజర్ సునీల్, కార్డియాక్ టెక్నీషియన్ ఓం ప్రకాష్, రంగనాథ్, ఉపేంద్ర, ల్యాబ్ టెక్నీషియన్స్,నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

సమ్మేళనానికి హాజరైన పూర్వ విద్యార్థులు

22 ఏళ్ల తర్వాత అపూర్వ సమ్మేళనం

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం 2001-02 టెన్త్ బ్యాచ్ విద్యార్థులు 22 సంవత్సరాల తరువాత ఆదివారం కలుసుకోవడం జరిగింది. ఆనాటి గురువులు రాజారత్నం, తిప్పన్న, జగదీష్, ఈశ్వర్ రెడ్డి, లలిత, నాగన్న, అలాగే ప్రస్తుత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రఘు, పిఇటి మారుతాత్మజలను ఘనంగా సన్మానం చేశారు. ఆనాటి స్మృతులను నెమరు వేసుకున్నారు. కుటుంబ స్థితిగతులను చర్చించు కున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ప్రశాంత్ భూపాల్, వీర శేఖర్, జావీద్, వీరేష్, శివ, మహేష్ కుమార్, నాగరాజు, పాల్గొన్నారు.

నారాయణ కళాశాలపై చర్యలు తీసుకోవాలి : ఆర్‌పిఎస్ఎఫ్

ప్రజాశక్తి - ఆదోని

ప్రభుత్వ సెలవు దినాల్లో కూడా క్లాసులు నిర్వహిస్తున్న ఆదోని నారాయణ కళాశాలపై చర్యలు తీసుకోవాలని ఆర్‌పిఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నవీన్ కుమార్, బాలు డిమాండ్ చేశారు. ఆదివారం క్లాసులు నిర్వహిస్తున్న ఆదోని లోని నారాయణ కళాశాల నాయకులు బంద్ నిర్వహిం చారు. విద్యార్థులను మానసిక ఒత్తిడికి గురి చేస్తున్న కళాశాలపై చర్యలు తీసుకోకుండా ఆర్ఐఓ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరి ంచడం విచారకమన్నారు. అదనపు క్లాసుల పేరుతో నీట్, ఎంసెట్ కోచింగ్ పేర్లతో వసూలు చేస్తున్నా ఇప్పటి వరకు ఏ కాలేజీపై చర్యలు తీసుకోలేదని విమర్శించారు. ఇప్పటికైన విద్యార్థులను మానసిక ఒత్తిడి గురిచేస్తు ప్రభుత్వ సెలవుల్లో కూడా క్లాసులు నిర్వహిస్తున్న స్కూళ్ల పై చర్యలు తీసుకోకపోతే ఆర్ఐఓ ఆఫీసు ఎదుట ధర్నా నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు విష్ణు నాయుడు, హరికష్ణ, మహేష్, హెూసన్నా, రాజు, గణేష్, వీరంజి, చంద్ర, ప్రభు దాస్ పాల్గొన్నారు.

విరాళాలు సేకరిస్తున్న సిపిఎం నాయకులు

ప్రజా ఉద్యమాలకు విరాళమివ్వండి : సిపిఎం

ప్రజాశక్తి - గోనెగండ్ల

నిరంతరం ప్రజా సమస్యలపై పని చేసే సిపిఎం నిధికి విరివిగా విరాళాలు ఇచ్చి, ప్రజా ఉద్యమాలకు సహకారం అందించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎండి ఆనంద్ బాబు కోరారు. రాష్ట్రవ్యాప్తంగా సిపిఎం విరాళాల సేకరణకు ఇచ్చిన మెగా క్యాంపియన్‌లో భాగంగా ఆదివారం గోనెగండ్ల మండల కేంద్రంలో సిపిఎం మండల నాయకులు కరుణాకర్, దేవేంద్ర, మారేషుతో కలిసి షాప్ టు షాప్ ఫండ్ క్యాంపియన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనంద్ బాబు మాట్లాడుతూ సిపిఎం అంటేనే అవినీతి, అక్రమాలకు తావు లేకుండా, నిజాయితీగా, ప్రజా సమస్యల పరిష్కారంలో అంకితభావంతో పనిచేసే పార్టీ అన్నారు. సమస్యల పరిష్కారం కోసం నిర్వహించే ఉద్యమాలకు, ప్రజలు ఇచ్చే సహకారమే ప్రధాన వనరు అని, సిపిఎం పార్టీని ఆదరించి సహకరించాలని ఆయన కోరారు.

తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు

- మున్సిపల్ ఇంజనీర్ నాగభూషణం రెడ్డి

ప్రజాశక్తి - ఆదోని

ఆదోని పట్టణ ప్రజలకు వేసవిలో తాగు నీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకు ంటున్నామని మున్సిపల్ ఇంజనీర్ నాగభూషణం రెడ్డి విలేకరులకు తెలిపారు. బసాపురం సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌లో మార్చి 15 వరకు సరిపడు నీరు నిల్వ ఉందన్నారు. మార్చి మొదటి వారంలో ఎల్ఎల్సీ ద్వారా నీరు విడుదలకు తుంగభద్ర డ్యామ్ అధికారులు అంగీకారించారన్నారు. కాలువలో ప్రవహించే నీటిని ట్యాంకులోకి మళ్లించి నిలువ చేసి పురవాసులకు సక్రమంగా సరఫరా చేస్తామ న్నారు. రంజల ప్రాంతంలో ఉన్న ఏరియాకు రెండు రోజులకు ఒకసారి వదులుతున్నామని శివారు ప్రాంతాలు పట్టణంలోనే వివిధ ప్రాం తాలకు మూడు రోజులకు ఒకసారి నీటిని వదులుతున్నామన్నారు నీటిని వృధా చేయకుండా కావలసినంత ఉపయోగించ ుకోవాలన్నారు. ఎండాకాలంలో నీటి వినియో గము పెరుగుతుందన్నారు. నీటి వినియోగంపై ఇప్పటికే ప్రజలకు వివరించామన్నారు.

'రక్తదానం ప్రాణదానం'

ప్రజాశక్తి - కోసిగి

రక్తదానం ప్రాణదానంతో సమానం అని యువ నేత ఉప్పలపాటి అర్జున్ అన్నారు. ఆదివారం కోల్మమాన్ పేట గ్రామానికి చెందిన చాగి హారిక అనే గర్భిణీకి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా యువనేత ఉప్పలపాటి అర్జున్ మాట్లాడుతూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయడంతో అత్యవసర పరిస్థితుల్లో ఉన్న రోగికి ఈ రక్తం ప్రాణదానంతో సమానం అని తెలిపారు. మనుషుల జీవితాన్ని కాపాడిన వారు అవుతామని పేర్కొన్నారు. ఇప్పటివరకు 23 సార్లు రక్తదానం చేసినట్లు ఉప్పలపాటి అర్జున్ తెలిపారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయాలని కోరారు.

రక్తదానం చేస్తున్న యువనేత ఉప్పలపాటి అర్జున్

మహారాజశ్రీ కర్నూలు నాలుగవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో

ఓ.ఎస్.నెంబర్ 235/2020

శ్రీమతి యం. నీలాబాయి. ...వాది

(ఎదురి)

బి.కె.చంద్రశేఖర్ వగైరా. ...ప్రతివాదులు

6,7,8 ప్రతివాదులకు దావా సమన్లు

6) బి.కె.పల్లవి @ అఖిల, భర్త లేట్ ధనుంజయ
7) కౌశిక్, తండ్రి లేటు ధనుంజయ
8) జోత్స్న, తండ్రి లేట్ ధనుంజయ
అందరూ ఇంటి నెంబర్: 70-108-18-6, కల్లూరు, కర్నూలు సిటీ.

పై నంబర్ దావాలో ప్రతివాదులు వాది పేర 19-06-2017వ తేదీన వ్రాసి ఇచ్చిన అగ్రిమెంట్ ప్రకారం షెడ్యూల్ ఆస్తిని తక్కువ మొత్తం తీసుకుని రిజిస్టరు చేసి ఇవ్వమని అట్లు రిజిస్టర్ చేసి ఇవ్వని యడల కోర్టు వారు కోర్టు ద్వారా రిజిస్టరు చేసి ఇవ్వమని (2) సదర్ షెడ్యూల్ ఆస్తిలో ప్రతివాదులు, వారి మనుషులు దావా తీర్మానం అయ్యేంతవరకు ప్రవేశించకుండా పర్మనెంట్ ఇంజక్షన్ ఉత్తరువు ఇప్పించమని దావా దాఖలు చేసినది. ఇందులో 6,7,8 ప్రతివాదులైన మీకు ఆక్షేపణలు ఉన్న 27-02-2024వ తేదీ పగలు 10:30 గంటలకు పైకోర్టులో హాజరై తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును

షెడ్యూలు : కర్నూలు జిల్లా, కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్, కర్నూలు గ్రామము, కొత్తపేటలోని ఇంటి నెంబర్ 41/359, క్రిందభాగము మరియు ఒకటవ అంతస్తు ఇల్లు తూర్పు : భారతీ బాయి ఇల్లు, పడమర రోడ్డు, రస్తా, ఉత్తరం: పద్మాబాయి ఇల్లు, దక్షిణం : ఫాతిమాభి ఇల్లు.
తూర్పు- పడమర: 48 అడుగులు,
ఉత్తరం-దక్షిణం 11.1/2 అడుగులు.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

ఎస్.ఎండి. హానీఫ్,
షేక్.షఫీ,
వాదిపరం అడ్వకేట్లు, కర్నూలు.

ప్రజాశక్తి
సోమవారం 5 ఫిబ్రవరి 2024
5
నంద్యాల

కోత కోసి కుప్పలుగా పెట్టిన పప్పు శనగ పంట

రెండు జిల్లాల్లో పాణ్యం నియోజకవర్గం

- అధిక ఓటర్లున్నదీ అందులోనే
- ఇప్పటి వరకు కాటసాని వర్సెస్ గౌరు
- కాంగ్రెస్, బిజెపి, స్వతంత్రులు రంగంలోకి...!

ప్రజాశక్తి- కర్నూలు ప్రతినిధి

ఒకే నియోజకవర్గం రెండు జిల్లాల్లోనూ భాగాలుగా విడిపోయింది. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జిల్లాల పునర్విభజనలో సగం కర్నూలు జిల్లాలో, సగం నంద్యాల జిల్లాల పరిధిలోకి వెళ్లింది. ఉమ్మడి కర్నూలు జిల్లా వ్యాప్తంగా అధిక ఓటర్లున్నది కూడా ఆ నియోజకవర్గంలోనే. 2024 ఎన్నికల్లో ఇప్పటి వరకు కాటసాని రాంభూపాల్ రెడ్డి, గౌరు చరిత పోటీపడనున్నారు. అయితే అస్సలు ఘట్టం మొదలయ్యే వరకు కాంగ్రెస్, బిజెపి, స్వతంత్ర అభ్యర్థులు భరిలో ఉంటే పరిస్థితి ఎలా ఉంటుందో చూడాలి.

పాణ్యం నియోజకవర్గంలో కల్లూరు, ఓర్వకల్లు, గడివేముల, పాణ్యం మండలాలు ఉన్నాయి. నందికొట్కూరు నియోజకవర్గంలో ఒక గ్రామం, ఆత్మకూరులో 13 గ్రామలు ఉన్న గడివేముల మండలం పునర్విభజనలో పాణ్యం నియోజకవర్గంలో చేరాయి. ఓర్వకల్లు మండలంలో 2 గ్రామాలు, కోడుమూరు నియోజకవర్గంలో, 18 గ్రామాలు నందికొట్కూరు నియోజకవర్గంలో ఉండేవి. పునర్విభజన తరువాత ఓర్వకల్లు మండలం మొత్తం పాణ్యం నియోజకవర్గంలో చేరింది. కర్నూలు మండలం నుంచి ఒక గ్రామం, కోడుమూరు నియోజకవర్గం నుంచి గ్రామాలు కలిసి కల్లూరు మండలంగా ఏర్పడ్డాయి. ఆ మండలం మొత్తం ఈ నియోజక వర్గంలో చేరింది. తాజాగా చేపట్టిన జిల్లాల పునర్విభజనలో భాగంగా కర్నూలు జిల్లాలోకి కల్లూరు, ఓర్వకల్లు మండలాలు, నంద్యాల జిల్లాలోకి పాణ్యం, గడివేముల మండలాలు చేరాయి. ఉమ్మడి కర్నూలు జిల్లాలో అత్యధికంగా పాణ్యం నియోజకవర్గంలోనే ఓటర్లు ఉన్నారు. నియోజకవర్గం మొత్తంగా 3,22,494 మంది ఓటర్లు ఉన్నారు.. వారిలో పురుషులు 1,57,113 మంది, మహిళా ఓటర్లు 1,65,306 మంది, థర్డ్ జెండర్ ఓటర్లు 75 మంది ఉన్నారు. మొత్తం 340 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. 2024 ఎన్నికల్లో వైసిపి తరపున కాటసాని రాంభూపాల్ రెడ్డి, టిడిపి తరపున గౌరు చరిత పోటీ పడే అవకాశం కనిపిస్తోంది. ఇప్పటికే ఇద్దరూ ఒకరి మీద ఒకరు విమర్శలు, ప్రతి విమర్శలు చేసుకుంటున్నారు. దీంతో పాణ్యం రాజకీయం వేడెక్కింది.

నోటిఫికేషన్ వచ్చి అభ్యర్థులు పూర్తిస్థాయిలో ఖరారయ్యే వరకు పరిస్థితి ఎలా ఉంటుందో వేచిచూడాలి.

పాణ్యం నియోజకవర్గంలో కాటసాని రాంభూపాల్ రెడ్డి 2019లో ఆరో సారి ఎమ్మెల్యేగా గెలుపొందారు. టిడిపి తరపున పోటీ చేసిన గౌరు చరితారెడ్డి మీద 43,857 ఓట్ల మెజార్టీతో వైసిపి నుంచి కాటసాని గెలుపొందారు. 2014 ఎన్నికల్లో వైసిపి తరపున గౌరు చరితారెడ్డి, టిడిపి తరపున ఏరాసు ప్రతాప్ రెడ్డి, స్వతంత్ర అభ్యర్థిగా కాటసాని రాంభూపాల్‌రెడ్డి బరిలో నిలవగా కాటసాని మీద 11,647 ఓట్ల మెజార్టీతో గౌరు చరితారెడ్డి గెలిచారు. 2009 ఎన్నికల్లో కాటసాని విజయం సాధించారు. టిడిపి అభ్యర్థిగా పోటీ చేసిన బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి ఓడిపోయారు. ప్రజారాజ్యం అభ్యర్థిగా పోటీ చేసిన విష్ణువర్ధనరెడ్డి మూడో స్థానంతో సరిపెట్టుకున్నారు. 1993లో ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కర్‌రెడ్డి కోసం కాటసాని రాంభూపాల్‌రెడ్డి తన పదవికి రాజీనామా చేశారు. ఆ తరువాత జరిగిన ఉప ఎన్నికల్లో కోట్ల గెలుపొందారు. కోట్ల రెండు సార్లు ఎమ్మిగనూరులో, ఒక సారి డోన్‌లో గెలిచారు. ముఖ్యమంత్రిగా, రాష్ట్ర మంత్రిగా, కేంద్ర మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. పాణ్యం నియోజకవర్గంలో అయ్యపురెడ్డి రెండు సార్లు గెలిచారు. ఆయన మరో సారి నందికొట్కూరు, ఇంకో సారి మిడుతూరులో నెగ్గారు. పాణ్యంలో ఒక సారి కాంగ్రెస్ తరపున అయ్యపురెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఒక సారి ఎంపిగా గెలిచారు. ప్రతిపక్ష నేతగా, మంత్రిగా కూడా పని చేశారు. 1983లో పాణ్యంలో టిడిపి తరపున గెలిచిన చల్లా రామకృష్ణారెడ్డి, 1999, 2004లో కాంగ్రెస్ తరపున కోయిలకుంట్లలో గెలుపొందారు.

రాబోయే ఎన్నికలలో ఆశావహులు పెరిగినా టిడిపి నుంచి గౌరుచరిత, వైసిపి కాటసాని రాంభూపాల్‌రెడ్డి ఉంటారని అంటున్నారు. ఇక్కడ గతంలో అత్యధిక అభ్యర్థులు భరిలో ఉన్న సంఘటనలు కూడా ఉన్నాయి. కాబట్టి టిడిపి, వైసిపితోపాటు కాంగ్రెస్, స్వతంత్ర అభ్యర్థులు, బిజెపి కూడా భరిలో ఉండవచ్చని అనుకుంటున్నారు.

తగ్గిన పప్పు శగన దిగుబడి

- ఎకరానికి 2 నుండి 3 క్వింటాళ్లే.. - పెట్టుబడులు రాని వైనం - అప్పుల ఊబిలో రైతన్న

ప్రజాశక్తి - బనగానపల్లె

అన్నదాతలు ప్రతి సంవత్సరం అతివృష్టి, అనావృష్టితో నష్టపోతూనే ఉన్నారు. ఈ సంవత్సరం వాతావరణ పరిస్థితుల వల్ల తీవ్ర వర్షాభావం ఏర్పడి పప్పు శనగ దిగుబడి పూర్తిగా తగ్గిపోయి రైతులు కుదేలయ్యారు. పెట్టిన పెట్టుబడులు కూడా రాక పోవడంతో రైతులు అప్పుల పాలై అల్లాడుతున్నారు.

బనగానపల్లె మండలంలో నందవరం, తిమ్మాపురం, జిల్లెల్ల, నందివర్గం, రామతీర్థం, చెర్వుపల్లె, పండ్లాపురం, వెంకటాపురం, టంగుటూరు, కైపా, అప్పలాపురం, విఠలాపురం, ఇల్లూరు కొత్తపేట, సంకలాపురం తదితర గ్రామాలలో 6,250 ఎకరాలలో రైతులు పప్పు శనగ పంటను సాగు చేశారు. ఈ సంవత్సరం తీవ్ర వర్షాభావ పరిస్థితుల వల్ల ఖరీఫ్‌లో వర్షాలు కురువకపోవడంతో రబీ పంట అయిన పప్పు శనగను మండలంలో అధిక విస్తీర్ణంలో రైతులు సాగు చేశారు. ఎకరానికి రూ. 25 వేల నుండి రూ.30 వేల వరకు ఖర్చు చేసి పంటలను సాగు చేశారు. తీవ్ర వర్షాభావ పరిస్థితులతో దిగుబడి పూర్తిగా పడిపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఎస్ఆర్బిసి కాల్వకు సక్రమంగా నీళు వదలకపోవడంతో ఆయిల్ ఇంజన్ల ద్వారా నీటిని కట్టుకోవడంతో పెట్టుబడులు పెరిగినట్లు రైతులు తెలుపుతున్నారు నవంబర్, డిసెంబర్ నెలలో చలి తగ్గి పొగ మంచు రావడంతో పూత రాలిపోయి దిగుబడిపై తీవ్ర ప్రభావం చూపింది. ఎకరానికి రూ.25 నుండి రూ.30 వేలు పెట్టుబడి పెడితే కేవలం 2 నుండి 3 క్వింటాళ్లమాత్రమే దిగుబడి వచ్చిందని రైతులు వాపోతున్నారు. క్వింటా రూ. 5200 నుండి రూ. 5300 వరకు మాత్రమే ధర ఉండడంతో రూ. 10 వేల నుండి రూ. 16 వేలు మాత్రమే వస్తుందని, మరో రూ. 10 వేలు ఎకరానికి నష్టపోవాల్సి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కౌలు రైతుల పరిస్థితి మరింత అధ్వానంగా మారింది. ఎకరానికి రూ. 15 వేల నుండి రూ. 20 వేలు కౌలు చెల్లించి శనగ పంటను సాగు చేస్తే కౌలు డబ్బులు కూడా రాని పరిస్థితి ఏర్పడిది. అప్పులు చేసి పంటను సాగు చేస్తే పెట్టుబడి కూడా రాలేదు. దీంతో అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. ప్రభుత్వం పంటల బీమా పథకాన్ని వర్తింపజేయాలని, ఎకరానికి రూ. 30 వేలు పంట నష్టపరిహారం చెల్లించి తమను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

పెట్టుబడులు కూడా రాలేదు

- అల్లె సురేష్ రెడ్డి, రైతు, తిమ్మాపురం.

శనగ పంటను సాగు చేస్తే పెట్టిన పెట్టుబడులు కూడా రాలేదు. ఎకరానికి రూ. 25 వేల నుండి రూ. 30 వేలు పెట్టుబడి పెడితే రెండు నుండి మూడు క్వింటాళ్ల దిగుబడి వచ్చింది. పెట్టిన పెట్టుబడులు రాక అప్పులపాలయ్యాం. ప్రభుత్వం పంటల బీమా పథకాన్ని వర్తింపజేసి ఆదుకోవాలి.

శ్రీశైలంలో భక్తుల కిటకిట

ప్రజాశక్తి - శ్రీశైలం

క్యూలో నిలబడిన భక్తులు

శ్రీశైల క్షేత్రంలో ఆదివారం భక్తుల రద్దీ పెరిగింది. క్షేత్రంలోని వీధులు భక్తుల కిటకిటలాడాయి. స్వామి అమ్మవార్లను దర్శించు కొనేందుకు తెల్లవారు జామున 3 గంటల నుండి పాతాళ గంగలో స్నానాలాచరించి క్యూలైన్లో వేచి ఉన్నారు. భక్తులు శీఘ్ర, అతి శీఘ్ర, ఉచిత క్యూలైన్లలో వేచి ఉండి స్వామి అమ్మవారిని దర్శించుకున్నారు. స్వామి అమ్మవారిని దర్శించు కునేందుకు 3 నుండి 4 గంటల సమయం పట్టింది. క్యూ కాంప్లెక్స్‌లో వేచి ఉన్న భక్తులకు ఉచితంగా మంచినీరు అల్పాహారం, బిస్కెట్లు అందజేశారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని పరిపాలన భవనంలో పని చేసే సిబ్బందికి ప్రత్యేక డ్యూటీలు కేటాయించారు. లడ్డు ప్రసాదాలు భక్తులకు అడిగినన్ని ఇచ్చేందుకు అధికంగా తయారు చేశారు. లడ్డు ప్రసాదాల కౌంటర్లను అధిక సంఖ్యలో ఏర్పాటు చేశారు. క్షేత్ర పరిధిలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసి క్షేత్ర పరిధిలో ఎలాంటి సంఘటనలు జరగకుండా కంట్రోల్ రూమ్ నుండి పర్యవేక్షిస్తున్నారు. దేవస్థానం కార్యనిర్వహణాధికారి పెద్దిరాజు నిరంతరం క్షేత్ర పరిధిలో పర్యవేక్షిస్తున్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఆలయ అధికారులు తెల్లవారుజామున మూడు గంటలకి ఆలయ ద్వారాలు తెరిచి మహా మంగళహారతి అనంతరం భక్తులకు దర్శనానికి అనుమతి ఇచ్చారు. స్వామి అమ్మవార్లను దర్శించుకునే భక్తులను అలరించేందుకు దేవస్థానం పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాలను ఆలయ దక్షిణ మాడవీధుల్లో ఏర్పాటు చేశారు. లోక కళ్యాణం కోసం దేవస్థానం నిర్వహించే పూజలలో భాగంగా స్వామి అమ్మవార్లకు పల్లకి సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా స్వామి అమ్మ వార్ల ఉత్సవ మూర్తులను పల్లకిలో ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఆలయ ప్రాంగణంలో పల్లకిసేవా కార్యక్రమాన్ని నిర్వహించారు.

కార్పొరేట్లకు అనుకూలంగా బడ్జెట్

- ఎపి రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు టి .రమేష్ కుమార్
- కేంద్ర బడ్జెట్ ప్రతులు దహనం

ప్రజాశక్తి - నంద్యాల

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 2024-25 సంవత్సరానికి ప్రకటించిన బడ్జెట్ అంకెల గారడి తప్ప, ఆచరణలో వ్యవసాయ రంగం అభివృద్ధికి ఉపయోగపడేదిగా లేదని, కార్పొరేట్ల బొజ్జలు నింపే విధంగా ఉందని ఎపి రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు టి.రమేష్ కుమార్ విమర్శించారు. కేంద్ర బడ్జెట్‌ను నిరసిస్తూ ఎపి రైతు సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం నంద్యాల పట్టణంలోని గాంధీచౌక్‌లో బడ్జెట్ ప్రతులను రైతు సంఘం జిల్లా నాయకులు, సిఐటియు నాయకులు దహనం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 2024-25కు రూ. 47.65 లక్షల కోట్లు బడ్జెట్ ప్రకటించగా అందులో కేవలం రూ. 1.27 లక్షల కోట్లు మాత్రమే వ్యవసాయ రంగానికి కేటాయించిందన్నారు. గత ఐదు సంవత్సరాల బడ్జెట్లను పరిశీలిస్తే 2019-2020లో 5.44 శాతం, 2024-25లో 3.08 శాతం మాత్రమే వ్యవసాయ అనుబంధ రంగాలకు కేటాయించిందని, కేటాయింపుల్లో కోత విధిస్తుందని అన్నారు. వ్యవసాయ రంగంలో సబ్సిడీల కోసం 2022-23లో రూ. 2,51,339 కోట్లు కేటాయించగా ప్రస్తుత బడ్జెట్లో కేవలం రూ. 1,64,000 కోట్లు మాత్రమే కేటాయించిందని తెలిపారు. అందువల్ల వ్యవసాయ రంగంలో రైతన్న వాడే అన్ని రకాల విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు, వ్యవసాయ పరికరాల రేట్లు విపరీతంగా పెరిగి రైతులపై భారం పడే అవకాశం ఉందన్నారు. యూరియా ధర విపరీతంగా పెరిగే అవకాశం ఉందన్నారు. ప్రకృతి వైపరీత్యాలు, వాతావరణ పరిస్థితుల వల్ల పంట నష్టం సంభవించినప్పుడు రైతాంగాన్ని ఆదుకోవడం కోసం పంటల బీమాకు కేటాయించే బడ్జెట్లో కూడా కోత విధించిందని చెప్పారు. గతంలో రూ. 15,000 కోట్లు ఇచ్చే ప్రభుత్వం ప్రస్తుతం రూ. 1400 కోట్లు మాత్రమే కేటాయించిందన్నారు. మోడీ ప్రభుత్వం ఆచరణలో కార్పొరేట్ శక్తుల ఆస్తులు పెంచడం కోసమే పని చేస్తుంది తప్ప రైతాంగ అభివృద్ధి కోసం ఏ మాత్రం కృషి చేయడం లేదన్నారు. స్వామి నాథన్ కమిషన్ సూచించిన విధంగా మద్దతు ధరల చట్టం చేయాలని కోరుతూ రైతులు ఢిల్లీలో పోరాటం చేస్తే హామీ ఇచ్చిన ప్రధాని మోడీ మాట తప్పారన్నారు. మార్కెట్లో ధరల స్థిరీకరణ కోసం బడ్జెట్లో ఏమాత్రం కేటాయించలేక పోయారన్నారు. దేశవ్యాప్తంగా రైతాంగం, ప్రజలు బిజెపి ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించాలని కోరారు. కార్యక్రమంలో ఎపి రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి టి.రామచంద్రుడు, జిల్లా మాజీ కార్యదర్శి పి.నర్సింహులు, జిల్లా నాయకులు జి.సుధాకర్, సిఐటియు జిల్లా నాయకులు పి.వెంకట్ లింగం, రైతులు, కార్మికులు పాల్గొన్నారు. **ఆత్మకూర్ :** కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్ రైతాంగాన్ని నట్టేట ముంచేలా ఉందని ఎపి రైతు సంఘం మండల కార్యదర్శి మహబూబ్ బాషా అన్నారు. మండలంలోని కురుకుంద గ్రామంలో బడ్జెట్ కాపీలను రైతులతో కలిసి దహనం చేసి నిరసన తెలిపారు. కార్యక్రమంలో గ్రామానికి చెందిన రైతులు పాల్గొన్నారు.

బడ్జెట్ ప్రతులను దగ్ధం చేసి నిరసన తెలుపుతున్న నాయకులు

రిజిస్ట్రేషన్‌ను పరిశీలిస్తున్న డిఎల్‌డివో

ఇంటి పట్టాల రిజిస్ట్రేషన్ వేగవంతం

- డిఎల్‌డిఒ మురళీ కళ్యాణి

ప్రజాశక్తి - అవుకు

జగనన్న లేఅవుట్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని నంద్యాల డిఎల్‌డిఓ మురళి కళ్యాణి తెలిపారు. ఆదివారం అవుకు పట్టణంలోని సచివాలయం-3లో జరుగుతున్న జగనన్న ఇంటి స్థలాల రిజిస్ట్రేషన్ ప్రక్రియను ఆకస్మిక తనిఖీ చేశారు. సిబ్బందికి తగు సూచనలను అందించారు. మండలంలో ఇప్పటివరకు ఎన్ని ఇంటి పట్టాలను రిజిస్ట్రేషన్ చేశారు, ఇంకా ఎన్ని పట్టాలకు రిజిస్ట్రేషన్ చేయాలన్న వివరాలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఏవో వెంకటేశ్వర్లు ఈవోపీఆర్డి, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు. **చాగలమర్రి :** చాగలమర్రి మండలంలోని ఆయా గ్రామాల్లోని సచివాలయాల్లో చేపట్టిన జగనన్న లేఅవుట్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని డీటీ విజయ్ కుమార్ తెలియజేశారు. చాగలమర్రి పట్టణంలోని సచివాలయంలో ఆదివారం జరుగుతున్న రిజిస్ట్రేషన్ను డిటి పరిశీలించారు. స్థానిక సచివాలయాల్లో సర్వర్లు సరిగా పని చేయకపోవడంతో మహిళలు ఇబ్బందులు పడ్డారు. ఈ సందర్భంగా డిటీ మాట్లాడుతూ గ్రామాల వారిగా జగనన్న లే అవుట్లలో ఇళ్లపట్టాలు పొందిన లబ్దిదారులకు రిజిస్ట్రేషన్లు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో విఆర్‌ఓలు శ్రీనివాసులు, బాబయ్య, సచివాలయ కార్యదర్శి రాజేష్,మధు, కృష్ణమోహన్ రెడ్డిలు పాల్గొన్నారు.

సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలి : ఎస్ఐ

ప్రజాశక్తి - బనగానపల్లె

సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నందివర్గం ఎస్ఐ తిరుపాల్ పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని పలుకూరు గ్రామంలో సైబర్ నేరాలు, అసాంఘిక కార్యకలాపాల పట్ల అవగాహన కల్పించారు . ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఉద్యోగాల పేరుతో యువత మోసపోతున్నారని, వీటి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఉద్యోగాలు ఇప్పిస్తామని గుర్తుతెలియని వ్యక్తులు వస్తే తమ దృష్టికి తీసుకురావాలని, లేదా 100 డయల్ చేసి తెలపాలన్నారు. త్వరలో జరిగే ఎన్నికల పట్ల స్థానికులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనకు పాల్పడకుండా ప్రశాంతంగా ఉండి, తమ ఓటు హక్కును ఉపయోగించుకోవాలన్నారు. వాహనదారులు హెల్మెట్ లేకుండాప్రయాణించకూడదని తెలిపారు. హెల్మెట్ ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఉదయానంద కార్కినోస్ క్యాన్సర్ సెంటర్ ప్రారంభం

ప్రజాశక్తి - నంద్యాల రూరల్

నంద్యాల పట్టణంలో కార్కినోస్ హెల్త్‌కేర్ భాగస్వామ్యంతో ఉదయానంద హాస్పటల్స్ వారు కార్కినోస్ క్యాన్సర్ సెంటర్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇరు సంస్థల ముఖ్య ప్రతినిధులతో పాటు జిల్లా కలెక్టర్ శ్రీనివాసులు, మునిసిపల్ చైర్మన్ మాబున్నిసా, నంద్యాల ఎంపి పోచా బ్రహ్మానంద రెడ్డి, ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల బిజేంద్ర నాథ్ రెడ్డి, రాజకీయ ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉదయానంద హాస్పిటల్స్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ భార్గవ్ రెడ్డి మాట్లాడుతూ కార్కినోస్‌తో కలిసి క్యాన్సర్‌కు సంబంధించి నాణ్యమైన వైద్య సేవలను అందించడమే లక్ష్యమన్నారు. ఉదయానంద-కార్కినోస్ క్యాన్సర్ సెంటర్‌లో 100 పడకల సౌకర్యం కలిగి ఉండటంతో పాటుగా ఎలెక్టా హార్మొనీ, దక్షిణ భారతదేశంలోనే మొట్టమొదటి సారిగా ప్రో లినాక్ మెషిన్ వంటి అధునాతన రేడియోథెరపీ పరికరాలను కలిగి ఉందని, ఈ క్యాన్సర్ సెంటర్ వైద్య, శస్త్రచికిత్స, రేడియేషన్ ఆంకాలజీ విభాగాల్లో విస్తరించి ఉండటంతో పాటుగా పేషంట్ ఫస్ట్ విధానాన్ని ప్రోత్సహిస్తుందని, ఖచ్చితమైన ఫలితాలను అందిస్తుందని తెలిపారు. కార్కినోస్ హెల్త్‌కేర్ చీఫ్ గ్రోత్ ఆఫీసర్ ప్రియారావు మాట్లాడుతూ నంద్యాలలో క్యాన్సర్ సెంటర్ ఉండటం వల్ల స్థానికులకు రోగనిర్ధారణ, చికిత్సను వేగవంతం చేసే అవకాశం ఉంటుదని తెలిపారు. ఈ భాగస్వామ్యంతో తాము ప్రబలంగా ఉన్న నాన్-కమ్యూనికేబుల్ డిసీజెస్ కోసం సకాలంలో నివారణ, నియంత్రణ, స్క్రీనింగ్‌ను సులభతరం చేయడం ద్వారా కమ్యూనిటీ అవగాహనను సృష్టిస్తామని అన్నారు.

మాట్లాడుతున్న ఉదయానంద హాస్పిటల్ మెడికల్ డైరెక్టర్ భార్గవ్ రెడ్డి

వైసిపి పాలనపై ప్రజల్లో తిరుగుబాటు మొదలైంది

- రానున్న ఎన్నికల్లో ధర్మవరం మన్నే సుబ్బారెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించుకుందాం
- టిడిపి డోన్ నియోజకవర్గ యువ నాయకులు ధర్మవరం మన్నే గౌతమ్ రెడ్డి

ప్రజాశక్తి-డోన్

వైసీపీ ప్రభుత్వ పాలనపై ప్రజల్లో తిరుగుబాటు మొదలైందని, రానున్న ఎన్నికల్లో ధర్మవరం మన్నే సుబ్బారెడ్డిని ఎమ్మెల్యే గా గెలిపించుకుందామని టిడిపి డోన్ నియోజకవర్గ యువ నాయకులు ధర్మవరం మన్నే గౌతమ్ రెడ్డి కోరారు. ఆదివారం బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం డోన్ పట్టణంలోని 22వ వార్డు నందు టిడిపి పట్టణ అధ్యక్షులు చాటకొండ శ్రీనివాసులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి డోన్ నియోజకవర్గ యువ నాయకులు ధర్మవరం మన్నే గౌతమ్ రెడ్డి, రాష్ట్ర ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి గంధం శ్రీనివాసులు హాజరయ్యారు. వైసీపీ ప్రభుత్వం అరాచక పాలనను, టిడిపి ప్రభుత్వం అధికారంలోకి అందించే సూపర్ సిక్స్ పథకాల గురించి వార్డు ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ధర్మవరం మన్నే గౌతమ్ రెడ్డి మాట్లాడుతూ డోన్ నియోజకవర్గంలో టిడిపి జెండాను ఎగురవేసి, రాష్ట్రంలో నారా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిని చేసుకుంటామన్నారు. కార్యక్రమంలో వార్డు, పట్టణ కమిటీ నాయకులు ఉడుములపాడు నాగేంద్ర, డోన్ పట్టణ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి నీలం ప్రభాకర్, దస్తగిరి, షేక్షావళి తదితరులు పాల్గొన్నారు.

వార్డులో ఉన్న సమస్యలను తెలుసుకుంటున్న టిడిపి డోన్ నియోజకవర్గ యువ నాయకులు ధర్మవరం మన్నే గౌతమ్ రెడ్డి

మురళీకృష్ణ రెడ్డికి సముచిత స్థానం కల్పిస్తాం

- బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల

వైసిపిలో చేరిన మురళీకృష్ణ రెడ్డికి సముచితస్థానం కల్పిస్తామని బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అన్నారు. ఆదివారం బనగానపల్లె పట్టణంలోని ఎమ్మెల్యే స్వగృహంలో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, వైసిపి నియోజకవర్గ యువనేత కాటసాని ఓబుల్ రెడ్డి సమక్షంలో హనుమంతగుండం సహకార సొసైటీ మాజీ చైర్మన్ సత్తిగారి రామిరెడ్డి ఆధ్వర్యంలో కొలిమిగుండ్ల మండలం హనుమంతగుండం గ్రామానికి చెందిన టిడిపి ప్రధాన నాయకుడు మురళీకృష్ణ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి, పొట్టిపాడు గంగరాజు, జూటూరు హుస్సేన్ పీరా, పుల్లయ్య తదితరులు టిడిపిని వీడి వైసిపిలో చేరారు. వీరికి ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి వైసిపిలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మురళీకృష్ణ రెడ్డి కుటుంబం ఫ్యాక్షన్‌లో చాలా కోల్పోయిందన్నారు. ఆ కుటుంబానికి అండగా ఉంటానన్నారు. సిఎం జగన్మోహన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధిని చూసి వైసిపిలోకి వలసల పరంపర మొదలైందని అన్నారు. రానున్న ఎన్నికల్లో టిడిపికి బుద్ధి చెప్పడానికి ప్రజలు, నాయకులు, కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షుడు కృష్ణారెడ్డి, నాగిశెట్టిపల్లె గ్రామ సర్పంచి ఈశ్వరయ్య, హనుమంతగుండం బాలిరెడ్డి, కలవటాల తిమ్మారెడ్డి, కోటపాడు రామసుబ్బయ్య, చిన్న గోవిందప్ప, రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

వైసిపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే

పంపు హౌస్‌లోకి వస్తున్న నీటిని పరిశీలిస్తున్న డోన్ మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్

నేటి నుంచి యధావిధిగా నీటి సరఫరా

- డోన్ మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్

ప్రజాశక్తి - డోన్ : డోన్ పట్టణంలోని అన్ని ప్రాంతాల ప్రజలకు నేటి నుండి ఉదయం నాలుగు గంటలకు యధావిధిగా నీరు సరఫరా చేస్తారని మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ తెలిపారు. ఆదివారం డోన్ పట్టణంలోని పేరంటాలమ్మ గుడి దగ్గర ఉన్న పంపుహౌస్‌ను మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ జిడిపి నుంచి వస్తున్న వాటర్‌ను కోటకొండ, ఆగవేలి ప్రాంతంలో పైపుల లీకేజీ వలన మూడు రోజులపాటు పట్టణంలో నీటి సమస్య ఏర్పడిందని తెలిపారు. మున్సిపల్ డిఈ రసూల్, ఏఈ సురేష్, ఇంజనీరింగ్ స్టాఫ్ మొత్తం కలిసి రెండు రోజులపాటు పనుల్లో నిమగ్నమై పనిని పూర్తి చేశారని చెప్పారు. జిడిపిలో మోటర్లు ఆన్ అయ్యాయని సాయంకాలం 4 గంటలకు డోన్ పేరంటాలమ్మ గుడి దగ్గర ఉన్నటువంటి పంప్ హౌస్‌లోకి వాటర్ వచ్చి చేరిందని, సోమవారం ఉదయం నాలుగు గంటలకు పట్టణంలోని అంతా వివిధ ప్రాంతాలకు నీరు సరఫరా చేస్తారని, రెండు రోజుల నుంచి పట్టణంలో ఎక్కడ తాగునీటి సమస్య ఉన్న అక్కడికి ట్యాంకులు పంపించి సమస్యను పరిష్కరించామని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ పిట్టర్ మధు తదితరులు పాల్గొన్నారు.

నేడు 'జగనన్నకు చెబుదాం - స్పందన'

పజాశక్తి - నంద్యాల కలెక్టరేట్ : నేడు సోమవారం నంద్యాల పట్టణం కలెక్టరేట్‌లోని వైఎస్సార్ సెంటినరీ హాలులో వినూత్న తరహాలో జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ కె.శ్రీనివాసులు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించే స్పందన కార్యక్రమానికి నేడు ఉదయం 9-30 గంటలకు జిల్లా అధికారు లందరూ హాజరు కావాలని తెలిపారు. అలాగే జిల్లా కేంద్రంతో పాటు మండల, నియోజకవర్గ, డివిజన్ స్థాయిలో కూడా యథాతథంగా స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

నేడు పోలీసు స్పందన తాత్కాలిక రద్దు : నేడు సోమవారం కొన్ని అనివార్య కారణాల వల్ల నంద్యాల జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు స్పందన కార్యక్రమం తాత్కాలికంగా రద్దు చేసినట్లు జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.. కావున అర్జీదారులు సుదూర ప్రాంతాల నుండి వ్యయ, ప్రయాసలతో జిల్లా పోలీసు కార్యాలయంకు రావొద్దని తెలిపారు. జిల్లాలోని మిగతా అన్నీ పోలీసు స్టేషన్‌లలో పోలీసు స్పందన కార్యక్రమం జరుగుతుందని పేర్కొన్నారు.

మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి సిహెచ్ వెంకట నాగ శ్రీనివాసరావు

క్షణికావేశమే అనర్థాలకు మూలం

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ : క్షణికావేశమే ఎన్నో నేరాలకు మూలమని సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సిహెచ్ వెంకట నాగ శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం పట్టణంలోని ఉప కారాగారాన్ని ఆయన తనిఖీ చేశారు. సబ్ జైల్ పరిసరాలను, భోజనశాలను పరిశీలించారు. అలాగే రిమాండ్ ఖైదీలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయవాదిని నియమించుకునే ఆర్థిక స్థోమత లేని రిమాండ్ ఖైదీలకు ఉచితంగా న్యాయవాదిని నియమిస్తుందని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీలతో పాటు మూడు లక్షల రూపాయల లోపు వార్షిక ఆదాయం ఉన్నవారికి ఉచిత న్యాయ సహాయం కల్పిస్తామన్నారు. ప్రతి నేరాలకు క్షణికావేశమే మూలమని, అందువల్ల వ్యక్తులు ఆవేశాన్ని నియంత్రించుకోవాలన్నారు. నేరం చేసిన వారు ఎవరు చట్టం నుంచి తప్పించుకోలేరన్నారు. ఏదేమైనా ఖైదీల హక్కులను చట్టం కాపాడుతుందన్నారు. ఇప్పటివరకు ఏ కారాగారంలోనూ బాల నేరస్తులు లేరన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ జైల్ సూపరింటెండెంట్ శల్వంత్, సబ్ ప్యానల్ న్యాయవాది షాహినా బేగం పాల్గొన్నారు.

త్వరలోనే కార్యాచరణ ప్రకటిస్తా

- జడ్పిటిసి గోకుల్ కృష్ణా రెడ్డి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నంద్యాలలో వైసిపిని దుష్టశక్తుల నుండి కాపాడుకోవడానికే అంతర్‌యుద్ధం ప్రారంభమైందని నంద్యాల మండల జడ్పిటిసి గోకుల్ కృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ స్థానికేతరులు వచ్చి నంద్యాలలో పెత్తనం చేయడం ఏమిటని ప్రశ్నించారు. మహిళలను కించపరిచేలా ఎమ్మెల్యే తనపైన సోషల్ మీడియాలో పోస్టులు పెట్టించడం మానుకోవాలని హెచ్చరించారు. వారి వలన వైసీపీ తీవ్రంగా నష్ట పోతుందని, అమాయక యువతను రెచ్చగొడుతూ పోస్టులు పెట్టించడం కాదని, దమ్ము ధైర్యం ఉంటే నేరుగా ఎదుర్కోవాలన్నారు. త్వరలోనే కార్యాచరణ ప్రకటిస్తానని, పార్టీ బలోపేతమే తన ముందున్న కర్తవ్యమని తెలిపారు. ఏదేమైనా గోకుల్ వ్యవహారం నంద్యాల పట్టణంలో హాట్ టాఫిక్‌గా మారింది. వైసిపిలో ఇప్పటి వరకు ఎమ్మెల్యే శిల్పా రవికి ఎదురులేదనుకునే సమయంలో గోకుల్ తలనొప్పిగా మారారు. రోజు రోజుకు ఇరువురి మధ్య విభేదాలు ముదిరి పాకాన పడుతున్నాయి. ఎమ్మెల్యే రేసులో తానున్నానని చెప్పకనే అధిష్టానానికి సంకేతాలిస్తున్నారు. స్థానికత, స్థానికేతర అనే సెంటిమెంట్‌ను వాడుకుంటూ అత్మాభిమానం పేరుతో ముందస్తు వ్యూహంతో పట్టణంలో పెద్ద కార్యక్రమాన్నే చేపట్టబోతున్నట్లు సమాచారం. గత కొద్ది రోజులుగా జరుగుతున్న పరిణామాలను రాజకీయ విశ్లేషకులు పరిశీలిస్తున్నారు. ఇదిలా ఉండగా గత మూడు రోజులు కిందట సోషల్ మీడియాలో వచ్చిన పోస్టుపై గోకుల్ కుటుంబం సీరియస్‌గా ఉన్నట్లు తెలుస్తుంది.. 'నీ అమ్మ మొగుడు వచ్చాడు' అని పోస్టు పెట్టిన వారిపైన కఠిన చర్యలు తీసుకువాలని గోకుల్ కృష్ణా రెడ్డి తల్లి భీమవరం గ్రామ సర్పంచ్ భక్తవత్సలమ్మ జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డిని కలిసి ఫిర్యాదు చేసినట్లు సమాచారం.

మహిళల ఆర్థిక స్వావలంబనే ధ్యేయం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - బనగానపల్లె

మహిళల ఆర్థిక స్వావలంబనే వైసిపి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలోని పొదుపు భవనంలో నాలుగో విడత వైయస్సార్ ఆసరా పథకం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్ర బోతుల పాపి రెడ్డి, ఎమ్మెల్యే కుమారుడు, వైసిపి యువ నాయకులు కాటసాని ఓబుల్ రెడ్డి, ఎమ్మెల్యే కోడలు కాటసాని మేధా శ్రీ రెడ్డిలు ప్రారంభించారు. పొదుపు సంఘాల మహిళలతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం 1504 పొదుపు సంఘాల మహిళలకు 10 కోట్ల 80 లక్షల 69 వేల 448 రూపాయల మెగా చెక్కును ఎమ్మెల్యే, జిల్లా పరిషత్ చైర్మన్‌లు అందజేశారు. సిఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డిని, ఎమ్మెల్యేగా తనను మరోసారి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో షేక్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ అబ్దుల్ ఖైర్, ఎంపీడీవో శివరామయ్య, ఎంపీపీ మానసవీణ, మార్కెట్ యార్డ్ చైర్మన్ దీవెనమ్మ, జడ్పిటిసి లక్ష్మీసుబ్బమ్మ, వెలుగు ఏపిఎం తిరుపాల్ రెడ్డి, వైసిపి నాయకులు డాక్టర్ మహమ్మద్ హుస్సేన్, మండల కో ఆప్షన్ మెంబర్ అనిల్, వెలుగు సీసీలు, పొదుపు సంఘాల మహిళలు పాల్గొన్నారు. **అవుకు :** వైయస్సార్ ఆసరా పథకం పొదుపు మహిళలకు కొండంత ఆసరా అని బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అన్నారు. మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, ఉమ్మడి జిల్లాల జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డిలు ఆసరా నాలుగో విడత కార్యక్రమాన్ని ప్రారంభించారు. 574 పొదుపు గ్రూపులకు 3 కోట్ల 39 లక్షల రూపాయల మెగా చెక్కును పొదుపు మహిళలకు అందజేశారు. అవుకు ఎంపీపీ చల్లా రాజశేఖర్ రెడ్డి, జడ్పిటిసి చల్లా శ్రీలక్ష్మి, పిఎసిఎస్ చైర్మన్, చల్లా విజయ భాస్కర్ రెడ్డి, వైసిపి అవుకు మండల కన్వీనర్ కాటసాని తిరుపాలరెడ్డి , సర్పంచ్ మంద గురమ్మ, మాజీ ఉపసర్పంచ్ దుగ్గిరెడ్డి రవీంద్రారెడ్డి, ఎంపీడీవో మల్లారెడ్డి, వెలుగు ఏపీఎం గోపాల్ తదితరులు పాల్గొన్నారు. **కొలిమిగుండ్ల :** పేదల జీవితాలు బాగుపడాలన్నదే సీఎం వైఎస్ జగన్ లక్ష్యమని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అన్నారు. కొలిమిగుండ్లలోని సాయిబాబా కళ్యాణ మండపంలో వైఎస్ఆర్ ఆసరా నాలుగో విడత ఉత్సవాలు నిర్వహించారు. 915 స్వయం సహాయక సంఘాల్లోని మహిళలకు రూ. 4 కోట్ల 95 లక్షల మెగా చెక్కును ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డిలు అందజేశారు. ఎంపిడిఒ సాయి కృష్ణ, సర్పంచులు లాయర్ మహేశ్వర్ రెడ్డి, నందిపాడు గురివిరెడ్డి, లక్ష్మీనారాయణ యాదవ్, రామాంజనేయులు, సత్తిగాడు రామిరెడ్డి, పేరం సత్యనారాయణరెడ్డి, మురళీకృష్ణ రెడ్డి, ఏపీఎం తిరుపాలరెడ్డి, మహిళా మండల సభ్యురాలు మునేశ్వరి, తిమ్మారెడ్డి, పొదుపు సంఘాల మహిళలు పాల్గొన్నారు.



వైఎస్ఆర్ ఆసరా మెగా చెక్కును పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డిలు

రాష్ట్రంలో వైసిపి అరాచక పాలన

- టిడిపి డోన్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి

ప్రజాశక్తి - డోన్

రాష్ట్రంలో వనరుల్నీ దోపిడీకి గురై అరాచకం రాజ్యమేలుతుందని, వైసిపి అరాచక పాలన సాగుతోందని టిడిపి డోన్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ టిడిపి రాష్ట్రానికి కంపెనీలు తెస్తే జగన్ రెడ్డి ప్రభుత్వం గంజాయి తెచ్చారని, అధికార నేతల కనుసన్నల్లో రాష్ట్రంలో గంజాయి విచ్చలవిడిగా స్మగ్లింగ్ జరుగుతుందని అన్నారు. దీని వలన యువత జీవితాలు నాశనం అవుతున్నాయని చెప్పారు. టిడిపి హయాంలో పెట్టుబడులలో మొదటి స్థానంలో ఉంటే నేడు వైసిపి పాలనలో స్మగ్లింగ్‌లో ముందు వరుసలో నిలవడం సిగ్గుచేటన్నారు. జగన్ రెడ్డి వదిలింది మెగా డిఎస్సీ కాదు దగా డిఎస్సీ అన్నారు. 50,892 ఖాళీలుంటే 6,100 పోస్టులకే నోటిఫికేషన్ ఇవ్వడం నిరుద్యోగులను వంచించడమేనని చెప్పారు. డిఎస్సీ పేరుతో ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని జగన్ రెడ్డి కొత్త డ్రామాకు తెర తీశారని, జనవరి 1న జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానని నాలుగున్నరేళ్ళగా చేసింది ఏమీలేదన్నారు. జగన్ సభ కోసం ఇంటర్మీడియట్ పరీక్షలు వాయిదా వేయడం దారుణమని, ఎన్ని డ్రామాలు చేసినా రానున్న ఎన్నికల్లో నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవ్వడం ఖాయమని అన్నారు.

మాట్లాడుతున్న ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి

బడుగు బలహీన వర్గాల అభివృద్ధే టిడిపి ధ్యేయం

- మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి

ప్రజాశక్తి - బండి ఆత్మకూర్

రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల అభివృద్ధే ధ్యేయంగా తెలుగుదేశం పార్టీ పని చేస్తుందని శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం బండి ఆత్మకూరులో జరిగిన జయహో బిసి కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. బీసీల అభివృద్ధి కోసం టిడిపి ఆవిర్భవించిందన్నారు. స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు తెలుగుంగ పథకాన్ని ప్రవేశపెట్టి రాయలసీమ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేశారని తెలిపారు. బడుగు బలహీన వర్గాల కోసం రూ. 2 కిలో బియ్యం, చేనేత వస్త్రాలు, ఆదరణ పథకం ద్వారా చేతివృత్తి వారికి సబ్సిడీలో పనిముట్లు ఇచ్చారని తెలిపారు. వైసిపి ప్రభుత్వంలో అన్ని కులాలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేసినా చైర్మన్‌లకు కూర్చోడానికి కుర్చీ కూడా లేదని ఆరోపించారు. వైసిపి నాయకుల కల్లబొల్లి మాటలు చెప్పి నమ్మి రాబోవు ఎన్నికల్లో వారికి ఓటు వేయరాదన్నరు. రాబోవు ఎన్నికల్లో టిడిపి, జనసేన పార్టీ ఉమ్మడి ప్రభుత్వం ఏర్పడుతుందని, ఇందులో ఎలాంటి అనుమానం లేదన్నారు. బిసి, రజక, వాల్మీకి, కురువ, వడ్డెర తదితర సంఘాల నాయకులు మాట్లాడుతూ బిసిల అభివృద్ధి కోసం నిరంతరం కకృషి చేసే పార్టీ తెలుగుదేశం అన్నారు. బీసీ సోదరులందరూ రాబోవు ఎన్నికల్లో టిడిపికి ఓటు వేయాలని, శ్రీశైలం నియోజకవర్గంలో బుడ్డా రాజశేఖర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బిసి సంఘం నాయకులు జిల్లెల శ్రీరాములు, తిరుపాల్ బాబు, రామకృష్ణ, సిద్దయ్య, వెలగల తిరుపాల్ యాదవ్, టిడిపి శ్రీశైలం నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షుడు మల్లేశ్వర్ రెడ్డి, సీనియర్ నాయకులు కంచర్ల సురేష్ రెడ్డి, మాజీ సింగల్ విండో అధ్యక్షుడు కంచర్ల మనోహర్ చౌదరి, క్లస్టర్ నాయకుడు చిన్న లింగారెడ్డి, సీనియర్ నాయకులు కొరకంచి శంకర్, పాల శంకర్, కలాం భాష, సీనియర్ నాయకులు తాడికొండ బుగ్గ రాముడు, తాడికొండ మహేష్, సర్పంచుల సంఘం కార్యదర్శి ఎలగల రామచంద్రుడు, అల్లే చెన్నారెడ్డి, వెంగళ్ళరెడ్డి పేట శ్రీనివాసులు, పెట్రోల్ బంకు కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి

ఇది దగా డిఎస్‌సి

- 50 వేల ఖాళీలుంటే 6 వేల పోస్టులకే నోటిఫికేషన్

- వైసిపి పాలనలో దగాపడ్డ యువత : మాజీ ఎమ్మెల్యే

మాట్లాడుతున్న మజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి

ప్రజాశక్తి - ఆత్మకూర్ : అధికారంలోకి వస్తే వెంటనే మెగా డీఎస్సీ ద్వారా వేలాది ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తామని హామీలు గుప్పించిన జగన్‌రెడ్డి కేవలం 6,100 పోస్టులకే డీఎస్సీ ప్రకటించడం దారుణమని, ఇది దగా డిఎస్‌సి అని శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇది మెగా డీఎస్సీ కాదని, దగా డీఎస్సీ అని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో 50,892 ఉపాధ్యాయ పోస్టులను ఖాళీలను గుర్తించిందని, ఇప్పుడు ముఖ్యమంత్రి కేవలం 6,100 పోస్టులతో చేతులు దులుపుకుంటున్నారని, ఎవరిని మోసం చేయడానికి ఈ ప్రకటనలని ప్రశ్నించారు. జనవరి 1న జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానని, నాలుగున్నరేళ్ల గడిచినా అతీగతీ లేదని, కల్లబొల్లి మాటలు చెప్పి నిరుద్యోగులను వంచించేందుకు మరో డ్రామాను తెరపైకి తీసుకువచ్చారని, ఈ డ్రామాలను ఎవరు నమ్ముతారని ఎద్దేవా చేశారు. దేశవ్యాప్తంగా నిరుద్యోగిత 11 శాతం ఉంటే రాష్ట్రంలో మాత్రం 24 శాతంగా ఉందని, ఇది ప్రమాదకర పరిస్థితి అన్నారు. ముఖ్యమంత్రి సభ కోసం ఇంటర్ పరీక్షను వాయిదా వేయడం, విద్యార్థుల జీవితాలతో ఆడుకోవడం కాదా అని నిలదీశారు. రాజకీయ కక్షసాధింపుల కోసం జగన్ ఖాకీలను ప్రైవేట్ సైన్యంగా వాడడంతో వారికి నేరాలు అలవాటై పోయాయన్నారు. ఈ అరాచక పాలనకు అంతిమ ఘడియలు సమీపించాయని, ప్రజలు స్పష్టమైన తీర్పు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు.

సిపిఎం కార్యాలయం నిర్మాణానికి విరాళాలు సేకరణ

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

సిపిఎం ఉద్యమాల కోసం, పార్టీ ఆఫీస్ నిర్మాణానికి ఆదివారం మడలంలోని బిజినవేముల గ్రామంలో నాయకులు విరాళాలు సేకరించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.నాగేశ్వరరావు, మండల నాయకులు పి పకీర్ సాహెబ్, టి.గోపాలకృష్ణ, జయరాని తదితరులు ఇంటింటికి వెళ్లి విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా ఎం.నాగేశ్వరావు మాట్లాడుతూ సిపిఎం ప్రజా ఉద్యమాల అవసరాల కోసం ప్రతి సంవత్సరం ప్రజల ద్వారా నిధులు సేకరిస్తామని, ఈ సంవత్సరం ప్రత్యేకంగా సిపిఎం కార్యాలయం నిర్మాణం కోసం రైతులు, వ్యవసాయ కార్మికులు, పార్టీ సానుభూతిపరులు, ప్రజల ఇంటింటికి వెళ్లి మాస్‌ఫండ్ క్యాంపెయిన్ చేపడుతున్నట్లు తెలిపారు. ప్రజలు పెద్ద ఎత్తున విరాళాలు ఇచ్చి సహకరిస్తున్నారని పేర్కొన్నారు. ప్రజలు ఇచ్చిన నిధులను ప్రజా ఉద్యమాలకు ఖర్చు పెడతామని తెలిపారు. సిపిఎంకు విరాళాలు ఇచ్చిన దాతలు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు బుడ్డన్న, కృష్ణ, ఉస్మాన్, మాబాష ,లక్ష్మేశ్వర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

విరాళాలు సేకరిస్తున్న సిపిఎం నాయకులు

గాజులపల్లెలో పడకేసిన పారిశుధ్యం

- అధ్వానంగా డ్రైయినేజీ కాలువలు

- నిలిచిన మురుగునీరు - దోమల బారిన ప్రజలు

ప్రజాశక్తి - మహానంది

మహానంది మండలం గాజులపల్లె గ్రామంలో ఎటు చూసినా మురుగుతో నిండిన డ్రెయినేజీ కాలువలు, దోమలకు ఆవాసంగా మారిన పరిసరాలు దర్శనమిస్తున్నాయి. గ్రామంలో పారిశుధ్యంపై పర్యవేక్షించి మెరుగుపరచాల్సిన అధికారుల జాడ లేదు. స్వచ్ఛభారత్, స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ అంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పిలుపునిస్తున్నా క్షేత్రస్థాయిలో అమలుకు నోచుకోవడం లేదు. మురుగు నీటిపై దోమలు రోజురోజుకు వృద్ధి చెందుతూ ప్రజలపై దాడి చేస్తున్నాయి. గాజులపల్లె మెట్ట మీద డ్రెయినేజీ గురించి పట్టించుకునే నాధుడే కనిపించడం లేదని, పారిశుధ్యం లోపించి, దోమలు వృద్ధి చెంది రోగాల బారిన పడుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డ్రెయినేజీ కాలువలు నుండి మురుగునీరు ఇండ్లలోకి వస్తున్నాయని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల పరిశుభ్రతే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన స్వచ్ఛభారత్, స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమానికి అత్యధిక ప్రాధాన్యత కల్పిస్తున్నా జిల్లా యంత్రాంగం మాత్రం ఆ దిశగా దీష్టి సారించడం లేదని స్థానికులు చర్చించుకుంటున్నారు. గాజులపల్లి మెట్ట మీద మురుగునీరు నిలబడిపోవడంతో స్థానికులు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఉన్నత స్థాయి అధికారులు స్పందించి డ్రెయినేజీ వ్యవస్థపై చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-డోన్ : క్రిష్ణగిరి మండలం, కంబాలపాడు గ్రామ నివాసి లాలప్ప (38) శనివారం గుండెపోటుతో మరణించారు. ఆయన స్నేహితులు, ఉపాధ్యాయులు లాలప్ప కుటుంబానికి ఆర్థికసాయం అందజేశారు. చదువుచెప్పిన ఉపాధ్యాయుడు డోన్ పాతపేట ప్రధానోపాధ్యాయులు వెంకటసుబ్బారెడ్డి, పోతుదొడ్డి ప్రధానోపాధ్యాయులు శివ శంకరయ్య, బాలరంగారెడ్డి, బివై.సుబ్బారాయుడు, శ్రీనివాస్‌రెడ్డి, వీణాసుచరిత, క్రిష్ణ, రిటైర్డ్ వార్డెన్ వెంకటరావు, రిటైర్డ్‌టీచర్‌రేణుక, తోటిస్నేహితులు రవికుమార్, రంగస్వామి, సుధాకర్‌శెట్టి, దినకర్‌రెడ్డి, రూపాలక్ష్మి, లింగేశ్వరి, ఆశ, లలిత, రామాంజనేయులు, వీరబాస్కర్, పుండరీకుడు, అన్వేష్, చంద్రశేఖర్, దేవేంద్ర, మల్లారెడ్డి, కుమార్, ముని స్వామి,తదితరులు ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా లాలప్ప కుటుంబానికి ఆసరాగా ఉండాలని ఉపాధ్యాయులు, తోటి స్నేహితులు కలిసి రు.30,000 ఆర్థిక సాయం అందజేశారు.

లాలప్ప భార్యకు ఆర్థికసాయం అందజేస్తున్న వెంకటసుబ్బారెడ్డి

సాహితీ విరించి 'పింగళి సూరన'

- ఎంపీ పోచా బ్రహ్మానంద రెడ్డి

- ఘనంగా పింగళి సూరన పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి - నంద్యాల

తెలుగు సాహిత్యాన్ని ఏలిన మహాకవుల్లో పింగళి సూరన సాహితీ విరించిగా కీర్తించబడ్డారని, నేటి తరం కవులు వారికి ఆదర్శంగా తీసుకోవాలని నంద్యాల ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం స్థానిక రామకృష్ణ డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియంలో నంది రైతు సమాఖ్య, మాతభాష పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో 'అష్టదిగ్గజ కవి పింగళి సూరన' పుస్తకావిష్కరణ సభను వైభవంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎంపీ పోచా బ్రహ్మానంద రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాషా, మాజీ పురపాలక సంఘ అధ్యక్షులు దేశం సులోచన, కైప రాముడు, మైనార్టీ సంక్షేమ శాఖ ప్రభుత్వ సలహాదారులు హబీబుల్లా, రెడ్డి సంఘం నాయకులు ఆర్‌వి. సుబ్బారెడ్డి, ప్రముఖ వైద్యులు డాక్టర్ ఉదయ్ శంకర్ తదితరులు హాజరయ్యారు. అంతర్జాతీయ శాస్త్రవేత్త డాక్టర్ రవీంద్రనాథ్ అధ్యక్షతన తెలుగు తల్లి, పింగళి సూరన, గొట్టిముక్కల సుబ్రహ్మణ్య శాస్త్రి చిత్రపటాలకు అతిథులు జ్యోతిప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడారు. శ్రీకృష్ణదేవరాయల ఆస్థాన అష్ట దిగ్గజ కవి పింగళి సూరన నంద్యాల ప్రాంతానికి చెందిన సాహితీదిగ్గజం కావడం ఈ ప్రాంతవాసుల అదృష్టమన్నారు. సాహిత్య పరంగా రాయలసీమకు ఘనమైన చరిత్ర ఉందని, వేమన, అన్నమయ్య , పోతులూరి వీరబ్రహ్మం వంటి కవుల రచనలు తెలుగు సాహిత్యానికి వెలుగును ప్రసాదించాయన్నారు. పింగళి సూరన స్ఫూర్తితో రాబోయే రోజుల్లో తెలుగు సాహిత్య అభివృద్ధికి కవులు రచయితలు కృషి చేయాలని కోరారు. పుస్తక సంకలనకర్త జెఎస్ఆర్‌కె శర్మ మాట్లాడుతూ 'పింగళి సూరన - సాహితీ వైభవం' సంకలన రూపంలో తేవడం తన అదృష్టమన్నారు. పుస్తక ప్రచురణ కర్త డాక్టర్ రవీంద్రనాథ్ ఈ సంకలనాన్ని ఎంపీ పోచా బ్రహ్మానంద రెడ్డికి అంకితం ఇచ్చారు. తెలుగు అధ్యాపకురాలు దండేబోయిన పార్వతీదేవి పుస్తక సమీక్ష చేశారు. ప్రధాన వక్త, మాతృభాషా పరిరక్షణ సమితి అధ్యక్షులు దీవి హయ గ్రీవా చార్యులు మాట్లాడుతూ కళాపూర్ణోదయం ప్రబంధ యుగంలో ఒక అపురూప సృష్టి అని సూరన తన అద్భుతమైన కల్పనచాతుర్యంతో ఈ కావ్యాన్ని రచించారన్నారు. అనంతరం జరిగిన 'పింగళి సూరన - సాహితీ వైశిష్ట్యం' సదస్సులో సూరన సారస్వత సంఘం అధ్యక్షులు సహదేవుడు, మాతృభాషా పరిరక్షణ సమితి కార్యదర్శి అన్నెం శ్రీనివాసరెడ్డి, చిన్నయ సూరి సాహితీ సమితి అధ్యక్షులు రమణమూర్తి, సాహితీ స్రవంతి అధ్యక్షులు శ్రీనివాసమూర్తి, ఉపాధ్యాయ సంఘ నేత ముత్తోజు వీరబ్రహ్మం, రచయితలు డాక్టర్ కిషోర్ కుమార్, సుబ్బ లక్ష్మమ్మ, లక్ష్మయ్య, నీలకంఠమాచారి తెలుగు పండితులు నీలం వెంకటేశ్వర్లు, కొప్పుల ప్రసాద్ సాహితీ సంస్థల ప్రతినిధులు శేష ఫణి, మాబు బాష, భవాని లీలావతి, నంది రైతు సమాఖ్య నాయకులు ఎర్రబోలు ఉమామహేశ్వర్ రెడ్డి, రామసుబ్బారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, కష్టారెడ్డి, రఫీ, ఓబుళపతి తదితరులు పాల్గొన్నారు. ప్రవాస భారతీయుడు నీలకంఠేశ్వర రెడ్డి వందకుపైగా తెలుగు కవుల, రచయితల ఛాయాచిత్రాల ఆల్బంను గ్రంథాలయ అధికారులకు అందజేశారు.

పుస్తకం ఆవిష్కరణ చేస్తున్న ఎంపీ తదితరులు

తాగునీటి ఎద్దడిపై దృష్టి సారించండి : ఎంపిపి

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకొని తాగునీటి ఎద్దడిపై దృష్టి సారించాలని ఎంపీపీ గజ్జల రాఘవేంద్ర రెడ్డి అధికారులకు సూచించారు. పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో ఎంపీడీవో వెంకట రమణా రెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం ఆదివారం జరిగింది. ముందుగా ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది అజెండాలోని అంశాలను చదివి వినిపించారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ శాసనసభ్యులు గంగుల బ్రిజేంద్ర రెడ్డి సహకారంతో గ్రామాలలో నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించినట్లు చెప్పారు. మండలంలోని గ్రామాలలో ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొస్తే ఎమ్మెల్యే సహకారంతో పరిష్కరిస్తామన్నారు. అనంతరం అధికారులు మండలంలో తమ తమ శాఖల తరపున జరిగిన అభివృద్ధిని వివరించారు. విద్యుత్ ఏఈ హుస్సేన్ బాష మాట్లాడుతూ గ్రామాలలో పట్టపగలు సైతం వీధిలైట్లు వెలుగుతున్నాయని, రాత్రి సమయంలో ఉంచి ఉదయాన్నే ఆపివేసి విద్యుత్ శాఖ అధికారులకు సహకరించాలని మండల సభ దృష్టికి తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శోభ వివేకవతి, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో గణేష్, ఈఓఆర్‌డి తాహెర్ హుస్సేన్, వైస్ ఎంపీపీ నాసారి ప్రసాద్, జడ్పిటిసి లక్ష్మీదేవి, పంచాయతీరాజ్ ఏఈ కమాల్ సాహెబ్, వ్యవసాయ శాఖ ఏవో కిషోర్ కుమార్ రెడ్డి, హౌసింగ్ ఏఈ రమణారెడ్డి, విద్యుత్ ఏఈ హుస్సేన్ భాష, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రామకృష్ణ నాయక్, రాచంరెడ్డి రామ్మోహన్ రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యదర్శులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపిపి

జగన్ రెడ్డిని ఇంటికి పంపించేందుకు ప్రజలు సిద్ధం

ప్రజాశక్తి - బనగానపల్లె

సిఎం జగన్ రెడ్డిని ఇంటికి పంపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని పలుకూరు గ్రామంలో బాబు ష్యూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ భవిష్యత్తు గ్యారెంటీ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసిపి ఐదు సంవత్సరాల పాలనలో రాష్ట్రం భ్రష్టు పట్టిపోయిందని విమర్శించారు. వైసీపీ ప్రభుత్వంలో ఆర్టీసీ చార్జీలు, కరెంట్ చార్జీలు, నిత్యవసర వస్తువుల ధరలను పెంచి పేద ప్రజల నడ్డి విరిచారని విమర్శించారు. చెత్తపై పన్ను వేసిన చెత్త ముఖ్యమంత్రిగా జగన్ చరిత్రలో నిలిచారని ఆరోపించారు. పంట కాలవల్లో నీళ్లకు బదులు రైతుల కన్నీళు పారుతున్నాయని అన్నారు. ఉపాధి కోసం రైతులు బయట ఊళ్ళకి వెళ్లి బతకాల్సిన పరిస్థితి తీసుకువచ్చారని విమర్శించారు. చెల్లికి న్యాయం చేయలేని ముఖ్యమంత్రి జగన్ ప్రజలకు న్యాయం చేస్తారా అని ప్రశ్నించారు. రెండు నెలల పాటు రాష్ట్ర భవిష్యత్తు కోసం ప్రజలందరూ కలిసికట్టుగా పని చేసి ఈ అసమర్థ ముఖ్యమంత్రిని ఇంటికి పంపాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అంబాల రామకష్ణారెడ్డి టిడిపి నాయకులు చల్లా మద్దిలేటి, శంకర్, రాం పుల్లయ్య యాదవ్, బాలు, నాగేశ్వరరావు జనసేన నాయకులు భాస్కర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

టిడిపితోనే అభివృద్ధి : మాజీ మంత్రి

రుద్రవరం : అభివృద్ధి జరగాలంటే సైకిల్ గుర్తుకు ఓటు వేసి తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని మాజీ మంత్రి భూమా అఖిలప్రియ ప్రజలను కోరారు. ఆదివారం రుద్రవరంలో బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని ఆమె నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె గ్రామంలోని గడపగడపకు వెళ్లి ప్రతి ఒక్కరి ఆప్యాయంగా పలకరిస్తూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే ప్రజలకు అందించే సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎల్.వి రంగనాయకులు శెట్టి, అల్లడి చంద్రశేఖర్, టిడిపి ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కొమ్మలపాటి రాజారావు, పోలా గురుమూర్తి, బాచుపల్లె నారాయణ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భవిష్యత్తు గ్యారెంటీ కరపత్రాలను పంపిణీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి

మాట్లాడుతున్న మాజీ మంత్రి భూమా అఖిలప్రియ

వైసిపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న సిద్ధార్థ రెడ్డి

వైసిపిలో మారుతి నగర్ కాలనీవాసులు చేరిక

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్ : నందికొట్కూరు పట్టణానికి చెందిన మారుతి నగర్ కాలనీవాసులు దాదాపు 35 కుటుంబాలు వైసిపిపై అభిమానంతో ఆదివారం రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు, శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్దార్థరెడ్డి సమక్షంలో కౌన్సిలర్ లాలు ప్రసాద్, టౌన్ ప్రసిడెంట్ మన్సూర్ అహ్మద్ ఆధ్వర్యంలో చేరారు. గౌండబాబు, ప్రకాశం, కరెంట్ రమణ, వంశీ, తిరుపాలు బాలుగ్రం, నవీన్, రవి, శ్రీరాములు, గోపాల్, రత్నం, రాజు, జేమ్స్ తదితరులు వైసిపిలో చేరారు.. కార్యక్రమంలో మదుసూదన్ రెడ్డి, భాష, చరణ్, ఏసేపు, యువజన విభాగం జిల్లా రీజినల్ కో ఆరినేటర్ మండ్లెం మదుసూదన్ రెడ్డి, జిల్లా ఎక్జిక్యూటివ్ మెంబర్ ఉస్మాన్ బేగ్, మార్కెట్‌యార్ డైరెక్టర్ గఫార్ పాల్గొన్నారు

చట్టాన్ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు : సిఐ

ప్రజాశక్తి - శ్రీశైలం : శ్రీశైల క్షేత్ర పరిధిలో దేవదాయ చట్టాన్ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని శ్రీశైలం సిఐ ప్రసాదరావు తెలిపారు. ఆదివారం దేవస్థానం టోల్ గేట్ వద్ద ఎస్ఐ లక్ష్మణ రావు పోలీస్ సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ క్షేత్ర పరిధిలోకి దేవదాయ చట్టం ప్రకారం మద్యం, మాంసం వంటివి తీసుకు రాకూడదని అన్నారు. మద్యం, మాంసంను కొంతమంది తీసుకొస్తున్నారని సమాచారం మేరకు వాహనాలు తనిఖీ చేపడుతున్నట్లు తెలిపారు

సంజామల తహశీల్దారుగా నాగభూషణం

ప్రజాశక్తి - సంజామల : సంజామల తహశీల్దార్‌గా నాగభూషణం ఆదివారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పని చేసిన మల్లికార్జున రావు చిత్తూరు జిల్లా విజయపురికి బదిలీ అయ్యారు. అనంతపురం జిల్లా పెద్దవడుగూరు నుంచి నాగభూషణం సంజామలకు బదిలీపై వచ్చారు.

టిడిపిలో యువకులు చేరిక

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నంద్యాల పట్టణంలోని గుడిపాటి గడ్డకు చెందిన 200 మంది యువకులు 9వ వార్డుకు చెందిన టిడిపి నాయకులు బోయ రామకృష్ణ, గాజుల శ్రీను, మిడత మురళి, గాజుల రవి, పురుషోత్తం, నాగరాజుల ఆధ్వర్యంలో టిడిపిలో చేరారు. ఆదివారం నంద్యాల పట్టణంలోని ఖలీల్ టాకీస్ ప్రాంగణంలోని టిడిపి కార్యాలయంలో నియోజకవర్గం ఇంచార్జ్ ఎన్ఎండి ఫరూక్ సమక్షంలో టిడిపిలో చేరిన వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. టిడిపి గెలుపునకు కృషి చేస్తామని, నంద్యాల అసెబ్లీలో ఎన్ఎండి ఫరూక్ గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతామని యువకులు తెలిపారు. కార్యక్రమంలో టిడిఇప రాష్ట్ర కార్యదర్శి, ప్రముఖ న్యాయవాది వెదుర్ల రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

యువకులకు టిడిపి కండువా వేసి ఆహ్వానిస్తున్న ఎన్ఎండి ఫరూక్